
# ఆగమై పోతున్న అన్నదాత



పత్తి రైతును పట్టించుకునే నాధుడే లేడు .. దళారుల పాలవుతున్న పత్తి పంట

2లో

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 27 నవంబర్ 2025 16 పేజీలు


## రా"కాసుల" లీలలు2

# వడ్డీతో షాక్..!



భార్య పేరుపై అధిక వడ్డీలకు అప్పులు

అసలు కంటే కొసరే ఎక్కువ

నిబంధనలకు తిలోదకాలు..



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగం... ప్రతినెల లక్షల్లో జీతం.. ఇది చాలదనుకున్నాడో ఏమో గానీ, మరో వంకర మార్గం ఎంచుకున్నాడు. అదే వడ్డీ వ్యాపారం. అతి తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించవచ్చని ఆశపడ్డాడో ఏమో గానీ తన భార్యనే బినామీగా పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ పలు రకాలుగా బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న కరీంనగర్‌లో పనిచేస్తున్న ఉద్యోగి వ్యవహారం నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. డబ్బు అనేది ఆపదలో ఇతరుల అవసరానికి ఆదుకొని అందుకు ప్రతిఫలంగా నామమాత్రపు మొత్తంలో వడ్డీ వసూలు చేస్తుండటం ఒకప్పటి మాట.. అయితే కాలం మారింది ట్రెండ్ మారింది.. అందుకే అక్రమ వడ్డీ వ్యాపారం సరికొత్త పుంతలు తొక్కుతుంది.

2లో



2లో

## తరలిపోతున్న ప్రకృతి సంపద

అక్రమ గ్రానైట్ పిర్యాదులపై చర్యలేవి..?

గ్రానైట్ ఖాళీ.. ఇక ప్రశ్నలే మిగిలాయి..!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: గ్రానైట్, మైనింగ్ మాఫియా అక్రమాలను వెలికి తీస్తాం.. కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తాం.. పిర్యాదులు చేస్తాం, చేశాము జిల్లాలోని గ్రానైట్ బాధిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం..




2లో

## నేటి నుంచి మొదటి విడత
# నామినేషన్ల స్వీకరణ..

- జిల్లాలో ఐదు మండలాల్లో 85 పంచాయితీలు, 748 వార్డులకు - గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతవరణం
- జిల్లాలో 3. 53 లక్షల మంది ఓటర్లు
- సర్పంచ్ పదవులను కైవసం చేసుకునేలా పార్టీల వ్యూహాలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః గ్రామ పంచాయితీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంబం కానుంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే గ్రామాల్లో రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ల ఖరారు కాగానే పోటీ చేయలనుకున్నా ఆశవాహులు గెలుపు కోసం మద్దతు ప్రయత్నాలు మొదలుపెట్టారు.



3లో

## లంక బిందెల ముఠా అరెస్ట్

సినిమా పక్కీలో భారీ మోసం

3 లక్షల స్వాధీనం

చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

కోనరావ్పపేట ప్రభాతవార్త : స్వామీజీ వేషం ధరించి, అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని, నిధి పేరుతో పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠా రిమాండ్ చందుర్తి సీఐ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు రెండు నెలల క్రితం, సెప్టెంబర్ రెండో వారంలో పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ అనే వ్యక్తి స్వామీజీ వేషంలో నిజామాబాద్ గ్రామంలోని దుగ్గు వేణు అనే వ్యక్తి ఇంటికి వచ్చి, అతనికి పిల్లలు లేరనే విషయం తెలుసుకుని, వారి ఇంటికి మంత్రాలు చేశారని, అందుకే పిల్లలు కలగడం లేదని, ఆరోగ్యం బాగా లేదని నమ్మించాడు.

# వడ్డీతో షాక్..!

### భార్య పేరుపై అధిక వడ్డీలకు అప్పులు

### అసలు కంటే కొసరే ఎక్కువ

### నిబంధనలకు తిలోదకాలు.. రా"కాసుల" లీలలు 2

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగం...ప్రతినెల లక్షల్లో జీతం.. ఇది చాలదనుకున్నాడో ఏమో గానీ, మరో వంకర మార్గం ఎంచుకున్నాడు. అదే వడ్డీ వ్యాపారం.అతి తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించవచ్చని ఆశపడ్డాడో ఏమో గానీ తన భార్యనే బినామీగా పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ పలు రకాలుగా బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న కరీంనగర్ లో పనిచేస్తున్న ఉద్యోగి వ్యవహారం నగరంలో హాట్ టాపిక్ గా మారింది. డబ్బు అనేది ఆపదలో ఇతరుల అవసరానికి ఆదుకొని అందుకు ప్రతిఫలంగా నామమాత్రపు మొత్తంలో వడ్డీ వసూలు చేస్తుండటం ఒకప్పటి మాట..అయితే కాలం మారింది ట్రెండ్ మారింది..అందుకే అక్రమ వడ్డీ వ్యాపారం సరికొత్త పుంతలు తొక్కుతుంది. ఏడుకొండల ఎంకన్న వడ్డీ కాసుల వాడు అని ప్రతీ ఒక్కరూ చేతులెత్తి మొక్కుతారు... అవసరానికి ఆదుకొనే వారిని కూడా దేవునిగా కొలిచిన ఘటనలు గతంలో ఎన్నో ఉన్నాయి. అయితే రానురాను ఈ వడ్డీ అనేది అప్పు తీసుకున్న వారికి ఉరి కొయ్యగా మారి,అప్పు ఇచ్చిన వారికి ఇదే ఊపిరి అయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో అప్పు తీసుకున్న వారి ఊపిరి తీసేసిన అక్రమ,అధిక వడ్డీ వ్యాపారం ఘటనలు నగరంలో సంభవించాయి..

#### వడ్డీ ఖాకీల కథ ఇక్కడే:

గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన "వడ్డీ ఖాకీల కథ"కరీంనగర్ నగరంలోనే జరగడం ప్రజలకు విదితమే..అయితే దశాబ్ద కాలం నుండి సాగుతున్న ఆ కథ ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో ఉందో పట్టించుకునే పరిస్థితుల్లో సామాన్య ప్రజలు లేరనే అనుకోవచ్చు... తనదాకా వస్తె చూసుకుందాం అనే నిర్లక్ష్యమో, లేకపోతే వారికి ఏం జరగలేదు కదా అనే అలసత్వమో కానీ మళ్ళీ ఈ వడ్డీ రాకాసుల వ్యాపారం నగరంలో విస్తృతంగా మొదలయ్యిందనే సంకేతాలు కనబడుతున్నాయి...



#### ప్రభుత్వ ఉద్యోగి,భార్య పేరుపై వ్యాపారం:

అవసరం అనగానే అప్పు, అప్పు అనగానే ఆ ప్రభుత్వ ఉద్యోగి, లేదా ఆయన భార్య అనే విధంగా నగరంలో ప్రచారం సాగుతోంది. నూటికి 5 నుంచి 10 రూపాయలు వడ్డీకి భార్య పేరుపై ఇస్తూ తను మాత్రం ఎటువంటి దందా చేయడం లేదు అనే విషయాన్ని బాహాటంగా ఆ ప్రభుత్వ ఉద్యోగి చెప్తుండటం గమనార్హం..

#### ప్రైవేటు చిట్టీల దందా:

మిత్తి కాసులు సరిపోలేదో ఏమో మరోవైపు ప్రైవేటు చిట్టీలు నడిపిస్తూ మరో దందాకి తెరలేపారు,ఆ ఆదర్శ దంపతులు...చిట్టీ డబ్బులు మాత్రం మొదటి తారీకునే ఇవ్వాలి కానీ చిట్టీ పాడుకున్న వ్యక్తులకు మాత్రం నెల తరువాతే డబ్బులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి తారీకు చిట్టీ డబ్బులు రాలేదా వడ్డీ కట్టాల్సిందే అనే హుకుం జారీ చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం...ఇన్ని విధాలుగా ప్రైవేటు ఫైనాన్స్ దందాలు చేస్తూ తాము ఎవరికి చిక్కము అనే భ్రమలో సదరు అధికారి కుటుంబం ఉందని సమాచారం.అయితే పాపం పండిన రోజు కూకటి వేళ్ళతో అన్ని విషయాలు బయటకు వస్తాయనేది జగమెరిగిన సత్యం...

#### నిబంధనలకు తిలోదకాలు:

కరెంట్ షాక్ ఇచ్చేలా ఆయన, తన భార్య పేరుతో చేయిస్తున్న ఈ వడ్డీ కాసుల వ్యాపారం సదరు శాఖ అధికారులకు తెలుసా లేక తెలిసినా తెలియనట్టే ఉంటున్నారా అన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోయిందనే చెప్పుకోవచ్చు.దాదాపు గడిచిన రెండు సంవత్సరాల కాలంలోనే కోటి రూపాయల డబ్బు పెట్టుబడి పెట్టి,అధిక వడ్డీ వ్యాపారంతో రెండు కోట్లుగా మార్చగలిగిన వారి మంత్రదండం మర్మమేమిటో తొందరలోనే బయటపెట్టేందుకు బాధితులు సిద్ధమవుతున్నట్లు సమాచారం...మరి ఆ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి,చర్యలు తీసుకుంటారేమో చూడాలి..




### నేటి నుంచి మొదటి విడత

# నామినేషన్ల స్వీకరణ..

- జిల్లాలో ఐదు మండలాల్లో 85 పంచాయితీలు, 748 వార్డులకు
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతవరణం
- జిల్లాలో 3. 53 లక్షల మంది ఓటర్లు
- సర్పంచ్ పదవులను కైవసం చేసుకునేలా పార్టీల వ్యూహాలు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభం కానుంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే గ్రామాల్లో రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ల ఖరారు కాగానే పోటీ చేయలనుకున్నా ఆశవాహులు గెలుపు కోసం మద్దతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు విడతలుగా పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో బాగంగా మొదట విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గురువారం నుంచి ప్రారంబం కానుంది. దీంతో జిల్లా పరిధిలోని ఐదు మండలాలైన వేములవాడ, వేములవాడ రూరల్, రుద్రంగి, కోనరావుపేట, చందుర్తి మండలాల్లో రాజకీయ సందడి పెరిగిపోయింది. రుద్రంగి మండలంలో 10 గ్రామ పంచాయితీలు, చందుర్తి 19 పంచాయితీలు, కోనరావుపేట 28 పంచాయితీలు, వేములవాడ రూరల్ 17 పంచాయితీలు, వేములవాడ 11 పంచాయితీల సర్పంచ్ పదవులకు, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు వేయడానికి ఆశవాహులు సిద్దమవుతున్నారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 27 నుంచి 29 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 3న ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగనుంది. ఆ తరువాత మధ్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంబించి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారు. మొత్తం జిల్లాలో 260 గ్రామ పంచాయితీలుండగా 2268 వార్డులున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 3 లక్ష 53 వేల 351 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1 లక్ష 70 వేల 772 మంది పురుషులు, 1 లక్ష 82 వేల 559 మంది మహిళలు ఉన్నారు. 1734 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మొదలవుతుండడంతో గ్రామాల్లో ఆశవాహులు తమ మద్దతుదారులు, కుల సంఘాల నాయకులతో చర్చలు జరుపుతున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతలు పంచాయితీ ఎన్నికల్లో తమకు సంబందించిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు పావులు కదుపుతున్నారు. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. గ్రామాల్లో మొదటి విడత సమయం దగ్గరలోనే ఉండడంతో ఆయా గ్రామాల్లో బరిలో ఉండాలనుకున్న అభ్యర్థులు గెలుపు ఓటములు బేరీజు వేసుకుంటుండడంతో రాజకీయ వాతవరణం వేడెక్కింది.

# తరలిపోతున్న ప్రకృతి సంపద

### అక్రమ గ్రానైట్ పిర్యాదులపై చర్యలేవి..?

### గ్రానైట్ ఖాళీ.. ఇక ప్రశ్నలే మిగిలాయి..!

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** గ్రానైట్, మైనింగ్ మాఫియా అక్రమాలను వెలికి తీస్తాం.. కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తాం.. పిర్యాదులు చేస్తాం, చేశాము జిల్లాలోని గ్రానైట్ బాధిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం..ఇది ఒకనాటి ప్రజాప్రతినిధుల మాట...నేడు మాట మార్చారా లేక తాయిలాల మత్తులో మునిగిపోయారా ఇవే ప్రశ్నలు సామాన్య ప్రజల మెదళ్లను సైతం తొలిచేస్తున్నాయి...ఇక్కడి నుంచి అక్రమంగా తరలిన గ్రానైట్ రాళ్లకు కాంటా కాంటకు లెక్క తీస్తామని మాట మార్చిన నేతల వైఖరిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

#### ప్రశ్నలే మిగిలాయి:

గతంలో ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు గ్రానైట్ మాఫియా అక్రమాలపై వివిధ శాఖలకు ఫిర్యాదులు చేసినట్లు,అదేవిధంగా కోర్టులో కేసులు వేసినట్లు దంకా మోగించి ప్రెస్ మీట్ లు నిర్వహించి బాహాటంగా చెప్పిన సంఘటన లేకపోలేదు.. మరి వాటి పరిస్థితి ఏమైంది అనే విషయం ప్రస్తుతం ప్రశ్నగానే మిగిలిపోయిందనే చెప్పుకోవచ్చు..రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొట్టి కాలం నెట్టుకొస్తున్న గ్రానైట్ వ్యాపారులకు అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలున్నాయి... ఇక ఈ విషయంపై అలుపెరుగని పోరాటం చేస్తామని చెప్పిన రాజకీయ నేతల మౌనం వెనుక అనేక విమర్శలు వ్యక్తం అవుతున్నాయి..

#### తరలిపోతున్న ప్రకృతి సంపద:

రాష్ట్రాలు,దేశం సరిహద్దులు దాటి ప్రకృతి సహజ సిద్ధమైన సంపద తరలిపోతుంది.కొండలు,గుట్టలు కరిగిపోతున్నాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రమే అరుదుగా దొరికే టాన్ బ్రౌన్ గ్రానైట్ మొత్తం ఖాళీ అవుతుందనీ విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై జిల్లా నుంచి దేశ రాజధాని వరకు అనేక దర్యాప్తు సంస్థలతో పాటు దేశంలో ఉన్న ప్రముఖ ప్రజాప్రతినిధులకు గ్రానైట్ మాఫియా చేసిన అవకతవకలపై పిర్యాదులు అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయినప్పటికీ ఇంకా ప్రాథమిక విచారణ దశలోనే దర్యాప్తు ఉందని చెప్తుడటం అనేక అనుమానాలకు తావిస్తుంది. సంపద తరలిస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడటం లేదు..ఇదిలా ఉంచితే నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ అక్రమ తవ్వకాలతో పాటు రవాణా జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి.ట్రాన్స్పోర్ట్ చేసే గ్రానైట్ బ్లాకులకు కూడా మొత్తం సినరేజ్ ఫీజుల చెల్లించడం లేదని గతంలో అధికారులు సైతం గుర్తించి జరిమానాలు విధించిన విషయం విదితమే. గతంలో ఈ విషయాన్ని ప్రెస్ నోట్ విడుదల చేసి మరి అధికారులు చెప్పారు. ఈ విషయాన్ని దర్యాప్తు సంస్థలు కూడా నిర్ధారించాయి. దశాబ్దం తరబడి ప్రభుత్వ పన్నులు చెల్లించకుండా సంపద తరలిస్తుంటే,మరోవైపు విచారణ కొనసా.... గుతుంటే మైనింగ్ మాఫియా మాత్రం తమ గ్రానైట్ క్వారీలను మరొకరి చేతుల్లో పెట్టి దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు అన్న చందంగా అధికారులు,వ్యాపారులు దోపిడి పూర్తయిన తర్వాతే అడుగులు ముందుకు వేస్తారన్నది జగమెరిగిన సత్యం.పాత సినిమా క్లైమాక్స్ లాగ దొంగలను చివరకు నిగ్గు తెలుస్తారేమో.... వేచి చూడాలి....



# ఆగమై పోతున్న అన్నదాత

- ◆పత్తి రైతును పట్టించుకునే నాధుడే లేడు
- ◆దళారుల పాలవుతున్న పత్తి పంట

**మంథని ప్రభాతవార్త:** ఆరు గాలం కష్టపడి పండించిన పత్తి పంట దళారుల పాలవుతున్న పట్టించుకునే అధికారులు లేకుండా పోయారు. పత్తి పంట పండించిన రైతు అమ్ముకోవడానికి సరైన గిట్టుబాటు ధర లేక పోవడంతో పాటు సీసీఐ నిబంధనలు పత్తి రైతుకు అశని పాతంగా మారింది. ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని సీసీఐ నిబంధనలు చెప్తుండగా ఎక్కువ దిగుబడి వచ్చిన రైతుల పరిస్థితి ఏమిటనీ వారి ప్రశ్నిస్తున్నారు. సీసీఐ నిబంధనల మూలంగా పత్తి రైతు దళారులను తప్పనిసరి పరిస్థితుల్లో ఆశ్రయించాల్సి వస్తుంది. దీనితో సీసీఐ నిబంధనల మేరకు క్వింటాలు కు రూ.8100 ఇవ్వాల్సి ఉండగా దళారులు కేవలం రూ.5000 నుండి రూ. 6000 వరకు మాత్రమే చెల్లిస్తూ పత్తి రైతు శ్రమను దోచుకుంటున్నారు. దళారుల దోపిడిని అడ్డుకునే అధికారులు కరువయ్యారు. మంథని మండలంలో 9289 ఎకరాల్లో పత్తి పంటను రైతుకు పండించారు. ఎకరానికి దాదాపు 11 క్వింటాలు వరకు పంట దిగుబడి రాగా సీసీఐ నిబంధనల మూలంగా కేవలం ఏడు క్వింటాళ్ల మాత్రమే సీసీ ఐ కేంద్రాల్లో



పత్తిని విక్రయించాల్సి వస్తుంది. మిగిలిన పత్తి దళారులకు విక్రయించాల్సి రావటంతో రైతులకు లాభాల కన్నా నష్టాలే ఎక్కువ వస్తున్నాయి. పత్తి రైతు మొదటి సారి ఏరిన పత్తిని సీసీఐ కి విక్రయిస్తే రెండవ సారి ఏరిన పత్తిని ఎక్కడ విక్రయించాలని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధన ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తి కొనుగోలు ఎత్తివేయాలని రైతు పండించిన పంట మొత్తం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం నిబంధన తో ఆరు గాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారుల చేతిలో పెట్టాల్సి న దుస్థితి ఏర్పడుతుందని ఈ విషయం పైన సీసీఐ అధికారులు పునరాలోచన చేయాలని వారు కోరుతున్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

**మోసపూరిత వాగ్దానాల పార్టీలను నమ్మని ప్రజలు**

**అభివృద్ధి చేసే పార్టీ బీజేపీ వైపు చూస్తున్నా ప్రజలు**

**వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చెన్నమనేని వికాస్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండాను గ్రామ గ్రామాన ఎగురావేయాలని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల నగరా మోగిందని, దాదాపు 2 సంవత్సరాలు స్థానిక సంస్థలు లేకుండా ఈ ప్రభుత్వం నడుపడంతో అభివృద్ధి నీరుగారిపోయిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలి అంటే నిధులు తీసుకొచ్చే సర్పంచ్ నీ ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వంలో స్వయాన నిధులు లేవని, రాష్ట్రం అప్పుల పాలైందని చెప్పడం దీనికి నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్ నీ గెలిపిస్తే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి సర్పంచి ని ఎన్నుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వృథా కాకుండా మాత్రమే అన్నారు.కేంద్రం నిధులు వస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయని ఉద్దేశంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, గ్యాస్, రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్లు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మాణాలు సాధ్యమోతున్నాయన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్స్, బోర్ వెల్స్,విద్యా వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. అలాగే బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినీ ప్రజలు ఏకగ్రీవంగా గెలిపిస్తే రూ.10 లక్షలు గ్రామ అభివృద్ధికి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 1.50 కోట్లతో అధునాతన పరికరాలు బండి సంజయ్ అందించడం జరిగిందన్నారు. విద్యాపరంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనీ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్ష ఫీజులు కూడా చెల్లించడంతో పాటు 20 వేల సైకిళ్ళు అందించడం జరుగుతుందన్నారు. ఎంపీ లాడ్స్ నిధులు, సి ఎస్ ఆర్ నిధుల తీసుకొస్తా అని స్పష్టం చేశారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి పాలుపంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,మండల అధ్యక్షుడు బాలాజీ, మాజీ జెడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ రవిందర్, సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో ఎవరు?

పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

పోటీ చేసేందుకు సన్నాహాలను సిద్ధం చేసుకుంటున్నా ఆశవాహులు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

ఆశవాహులు ఎప్పుడు ఎప్పుడా అనే ఆశతో ఎదురు చూస్తున్న సర్పంచ్ ఎన్నికలు రానే వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల కమిషన్ విడుదల చేయడం, నామినేషన్ల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కావడంతో సర్పంచ్ బరిలో ఎవరు ఎవరు నిలబడుతారనే ఆశక్తి ప్రజల్లో నెలకొంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి దింపేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కస రత్తు జరుపుతున్నాయి. అంగ బలం, అర్థ బలం కలిగి ఉండడంతో పాటు ప్రజల్లో మంచి పేరు ఉన్న నాయ కులను రంగంలోకి దింపేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. స్థానిక నాయకత్వం అభీష్టం మేరకు అభ్యర్థులను ఎంపిక చేసేపనిలో కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ ఉంది.ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీల అధిష్టానాలు ఆచితూచిగా వ్యవహరిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ద్వితీయ శ్రేణి నాయకత్వం స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై నేతల సమాలోచన,ఆశావహుల బలాలపై ఆయ పార్టీలు సమాలోచన లు చేస్తున్నాయి. పోటీలో నిలిచే ఆశావహులు, ఆదిష్టానం, ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ చేసే స్థానంలో ఎంచు కుంటూ పార్టీ మద్దతు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి అభ్యర్థు లను ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై నేతలు సమాలోచనలు చేస్తున్నారు.సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక విషయంలో ప్రధాన పార్టీలు సర్వే ఆధారంగానే ఎంపిక చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. సర్వే ఆధారంగా అభ్యర్థులను రంగంలోకి దించనున్నారు. మరోవైపు పార్టీ శ్రేణుల అభిప్రాయా లను కూడా స్వీకరించేందుకు సిద్ధమయ్యాయి.ఆశావహులు ఒక వైపు పార్టీ ల మద్దతు కూడగట్టుకుంటూనే మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అయితే ముందు నుంచి పోటీ చేస్తా మని ఓటర్ల మధ్య ఉన్న పలు వురికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో తీవ్ర నిరాశలోకి వెళ్లారు. కాగా రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చినవారు ఓటర్లతో అప్పుడే మమేకమవుతున్నారు. ఓటర్లను ఆకర్షించుకు నేందుకు తాయిలాలు అందజేసే పనిలో నిమగ్నమాయ్యారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

సంకేపల్లి ఆరేపల్లి మధ్య ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

భర్త మృతి భార్య పరిస్థితి విషమం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త





వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి ఆరేపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తున్న దంపతులను కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో దంపతులు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.. ద్విచక్ర వాహనాదరుడికి మృతి. భార్య పరిస్థితి విషమం స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు.. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# భర్తను హతమార్చిన భార్య

**-భర్త వేధింపులు భరించలేక హత్య**

మెట్ పల్లి(మల్లాపూర్),ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో భర్త వేధింపులు భరించలేక..భర్తను హత మార్చిన సంఘటన బుధ వారం చోటుచేసుకుంది. వివరా ల్లోకి వెలితే.. ఎస్ ఐ రాజు కథనం ప్రకారం..మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లికొండ మల్లయ్య(55),భార్య పల్లికొండ రాజు లకు వ్యవసాయ భూమి సాగు విషయంలో తరచూ గొడవలు జరిగేవని,ఈగోడవల కారణంగా పల్లికొండ రాజు తన భర్తను పదునైన కత్తితో గొంతు భాగంలో నరికి చంపిందని తెలుస్తుందని జిపివో మారంపల్లి దేవయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.సంఘటన స్థలానికి మెటుపల్లి డీఎస్పీ రాములు,సిఐ అనిల్ కుమార్ లు చేరుకుని పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు సక్రమంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులు కింది స్థాయి యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఎన్నికల విధులు సజావుగా సాగేలా నిర్వహించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతగా జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.




# లంక బిందెల ముఠా అరెస్ట్

సినిమా పక్కీలో భారీ మోసం

3 లక్షల స్వాధీనం.. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేట ప్రభాతవార్త



స్వామీజీ వేషం ధరించి, అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని, నిధి పేరుతో పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు రిమాండ్‌కు తరలించారు.చందుర్తి సీఐ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు రెండు నెలల క్రితం, సెప్టెంబర్ రెండో వారంలో పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ అనే వ్యక్తి స్వామీజీ వేషంలో నిజామాబాద్ గ్రామంలోని దుగ్గు వేణు అనే వ్యక్తి ఇంటికి వచ్చి, అతనికి పిల్లలు లేరనే విషయం తెలుసుకుని, వారి ఇంటికి మంత్రాలు చేశారని, అందుకే పిల్లలు కలగడం లేదని, ఆరోగ్యం బాగా లేదని నమ్మించాడు. తాయత్తులు కడతానని చెప్పి తొలిత రూ. 3,వేలు తీసుకున్నాడు. ఎక్కువ డబ్బు లాగాలనే ఉద్దేశంతో, నరేష్."మీ ఇంట్లో బంగారపు నిధి దాగి ఉంది, దాన్ని బయటకు తీస్తాను" అని వేణును నమ్మించి, తొలి విడతగా రూ. 50,వేలు తీసుకున్నాడు.ఆ తర్వాత నరేష్, పెద్దూరుకు చెందిన కడవంచ ప్రసాద్, సిరిసిల్ల చంద్రంపేటకు చెందిన సదుల దేవేందర్‌తో కలిసి రాత్రిపూట వేణు ఇంటికి వచ్చి, నిధి కోసం తవ్వినట్టు నటించి, ఒక చిన్న విగ్రహం లాంటిది పెట్టి, వెంటనే మూసేశారు. "ఈ నిధికి నాగబంధం ఉన్నది, దాన్ని తీయాలంటే అఘోరాను పిలిచి క్షుద్ర పూజ చేయాలి, ఇందుకు రూ. 3, లక్షల40వేలు ఖర్చవుతుంది, ఇప్పుడు ఇలాగే వదిలేస్తే నాగబంధం విడుదల అయ్యి ప్రాణ నష్టం జరుగుతుంది" అని బెదిరించగా, భయపడిన వేణు కుటుంబం 3లక్షల 40వేలు ఇవ్వడానికి ఒప్పుకుంది. నాలుగు రోజుల తర్వాత డబ్బు ఇచ్చిన తర్వాత, పై ముగ్గురు కలిసి చంద్రంపేటకు చెందిన సదుల రాజేశం అనే మరో వ్యక్తికి అఘోరా వేషం వేయించి రాత్రి వేణు ఇంటికి వచ్చారు. పూజ చేసినట్టు నటించి, ఒక గోయి తవ్వుతుండగా, వారు వెంట తెచ్చుకున్న కోరలు తీసిన పామును ఆ గోతిలో వేసి, అది సదుల దేవేందర్‌ను కరిచినట్టుగా నమ్మించి, దేవేందర్ రక్తం కక్కుతున్నట్టు నటించారు. "అతనిని అర్జెంటుగా హాస్పిటల్‌కు తీసుకెళ్లాలి, ప్రాణం పోతే మీ ఇంటికే ప్రమాదం" అని బెదిరించి, తమ దగ్గర డబ్బులు లేవని చెప్పి, మరో రూ. 15 వేలు ఇవ్వాలని బెదిరించారు. దీంతో భయపడిన వేణు వారికి మరో రూ.15వేలు, ఇవ్వగా, ఆ డబ్బులు తీసుకుని నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. తర్వాత రోజు నుండి వేణు ఎంత ప్రయత్నించినా నరేష్ ఆచూకీ దొరకలేదు. నరేష్ పెద్దూరులోని ఇంటి వద్ద ఉన్నాడని తెలుసుకొని వెళ్లగా, డబ్బులు ఇవ్వనని బెదిరించాడు. దీంతో బాధితుడు వేణు కోనరావుపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా ఎస్సై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం రోజున నిజామాబాద్ గ్రామ శివారులోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద మేకల నరేష్, కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్ అనే ముగ్గురు మళ్లీ గ్రామంలో తిరగడానికి రాగా, ముందస్తు సమాచారం మేరకు ఎస్సై, స్టేషన్ సిబ్బంది మరియు సీసీఎస్ టీంతో కలిసి ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి నుండి రూ. 3 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదించడంలో పాల్గొన్న ఎస్సై, ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బందిని అభినందించారు. స్వామీజీ వేషంలో వచ్చి నిధి ఉందని లేదా ఇతర బలహీనతలను ఆసరాగా చేసుకుని నమ్మించడానికి ప్రయత్నం చేసినట్లయితే, ప్రజలు ఎవ్వరూ విశ్వసించరాదని, అలాంటి వారెవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్టు సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియజేయగలరని సీఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మానసిక ఒత్తిడి తో వ్యక్తి ఆత్మహత్య

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగుర్ గ్రామానికి చెందిన వెయ్యినురి చంద్రయ్య (37) సంవత్సరాలు గల వ్యక్తి గత ఆరు సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో ఫ్యాను కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య వెయ్యినూరి నర్మదా ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బీర్పూర్ మండల ఏస్. ఐ రాజు తెలిపారు.

# ఆద్యాంతం రమణీయంగా సాగిన సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

**ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీశివాలయానికి 10 లక్షల విరాళం**
**154 మంది అయ్యప్ప దీక్షా స్వీకారం**
**కనుల పండవగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు**





**కోరుట్ల, ప్రభాతవార్త :** సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం ఆద్యంతం రమణీయంగా సాగింది. జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుబ్రహ్మణస్వామి మూలవిరాట్టుకు భక్తులు సామూహికంగా పాలాభిషేకం చేశారు. కంఠేశ్వర సేవాసమితి వారి నిర్వహణలో శ్రీవల్లీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం కనుల పండవగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ, వినయ్ శర్మలు స్వామి వారికి అభిషేకాలు, కళ్యాణం చేపట్టగా, 41 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. షష్టి రోజున కుజ దోషం, వివాహం కానివారు ఈ పాలాభిషేకం, కళ్యాణంలో పాల్గొంటే దోషాలు తొలగి వారు కోరిన కోరికలు నేరవేరుతాయని అన్నారు. షష్టి సందర్భంగా 154 మంది అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఆలయ ఆవరణలో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించదలచిన ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీశివాలయానికి అయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి 5 లక్షలు, సుబ్రహ్మణ్య షష్టి శాశ్వత అన్నదాత గుండేటి నాగరాజురాధ దంపతులు 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. శివాలయ నిర్మాణానికి భక్తులు ధన, వస్తు రూపేణ సహకరించి, శివాలయ నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి అన్నారు. అనంతరం భక్తులకు, స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోట రాజు, జుంబర్తి రమేష్, మరిపెల్లి రవిగౌడ్, సాయిరాం గోపాల్, శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, నిమిషకవి నాగరాజు, అల్వాల శ్రీనివాస్, ఎన్నమనేని వేంకటేశ్వర్రావు, యాగండ్ల శ్రీనివాస్ గౌడ్, కుందారపు జితేందర్, వాన్కార్ రాజు, మాజీ మున్సిపల్ చేర్మెన్ అన్నం లావణ్య, భక్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు తక్షణం వాయిదా వేయాలని డిమాండ్

**బీ సీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ**



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : సర్పంచ్ ఎన్నికలను తక్షణమే వాయిదా వేసి 46వ జీవోను వెంటనే రద్దు చేస్తూ బీసీలకు న్యాయం చేయాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానం నిలబెట్టుకోలేదని ఆయన ఆరోపించారు. కులగణన ఆధారంగా జీవో నంబర్ 9ను ప్రభుత్వం జారీ చేసినప్పటికీ, కోర్టు స్టే విధించిన నేపథ్యంలో కేసు ఇంకా పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం కొత్తగా జీవో 46ను జారీ చేసి రిజర్వేషన్లు మళ్లీ 22 శాతానికి తగ్గించిందని గోపికృష్ణ విమర్శించారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని, బీసీ సమాజం మొత్తం ఏకమై ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు, మంత్రులు పదేపదే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు కానీ చివరికి బీసీలతో విశ్వాసఘాతం జరిగిందని ఆయన మండిపడ్డారు. తమిళనాడు మాదిరిగా రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. బీసీలు, ఎస్సీ-ఎస్టీలు ఏకమై అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరముందని గోపికృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ , సహాయ కేంద్రం ఏర్పాటు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**







జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు సహాయ కేంద్రం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతా యని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24..7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులు గా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి. నరేష్, పి. నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 26:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రజలు ఉపయోగించుకొని దేశ సమగ్రత కొరకు పాటుపడాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చిటమట రఘు. జాతీయ ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు . వావిలాల నరసింహారావు. పడిదల హనుమంతు .వావిలాల సాంబశివరావు. కొండ గొర్ల పోచయ్య.కట్కూరి రాధిక. కర్లఅరుణ. తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించి అందించిన రోజు సందర్భంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పట్టికను ప్రతిజ్ఞ చేసిన పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్లే ప్రస్తుతం దేశంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఆయన రాజ్యాంగం రచించకుంటే ప్రస్తుతం దేశం ఈ విధంగా ఉండేది కాదని అన్నారు. దేశం కోసం ఆయన రక్త మాంసాలను కరిగించి రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ప్రస్తుతం కొందరు మనువాదులు అంబేద్కర్ను రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం వ్యవహరించడం జరుగుతుందని వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అంబేద్కర్ కు గాని దళితులకు గాని అన్యాయం జరుగుతే ఇకనుండి ఊరుకునేది లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్లే మైకేల్, తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది సుజాత మురళీధర్, సామల గంగా నరసయ్య , కాంగ్రెస్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్ , మ్యాదరి రాజేష్, మగ్గిడి వెంకటి ,సామల దశరథం, ఉయ్యాల శేఖర్, చిట్యాల లచ్చయ్య, బలిజ రాజశేఖర్, నల్లాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి రాజ్యాంగంలో గల చట్టాలను వివరించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యావత్ దేశాన్ని కుదిపేసిన కెసిఆర్ దీక్ష చరిత్రలో దీక్షా దివాస్‌గా నిలిచింది

**-ఈ నెల 29న దీక్షా దివాస్**

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సాధించుకునే దిశగా ఉద్యమాన్ని నడిపిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ పితామహుడు కెసిఆర్ చేపట్టిన దీక్ష యావత్ దేశాన్నే కుదిపేసిందని, అది చరిత్రలో దీక్షా దివాస్‌గా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఈ నెల 29న నిర్వహించనున్న 'దీక్షా దివస్' సన్నాహక సమావేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగింది. ఆ రోజును గుర్తు చేసుకునేందుకే.. అప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాల వల్ల జరిగిన ప్రాణ త్యాగాలను స్మరించుకునేందుకే ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడోనని' ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ కేసీఆర్ త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే రోజుగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఎప్పుడూ నీరు గారుస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఇగో తెలంగాణ.. అగో తెలంగాణ.. అంటూ మోసాలు చేసి అనేక మంది యువకుల ఆత్మబలిదానాలకు కారణం అయ్యిందన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ముక్కోటి తెలంగాణను ఏకం చేసి తెలంగాణను సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి, ఉద్యమ నేత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు దగ్గరికి వస్తున్నా.. 100రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, ఈ తరుణంలోనే ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లి ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట రాములు, బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష, ఏగోళపు శంకర్ గౌడ్, ఉప్పు రాజ్‌కుమార్, మాచిడి రాజు గౌడ్, బొడ్డుపల్లి రవీందర్, నారాయణదాసు మారుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, దేవరాజు, ఇంజపురి నవీన్, కుమ్మరి శ్రీనివాస్, కోల సంతోష్ గౌడ్, జక్కుల తిరుపతి, మాదాసు సతీష్, రామరాజు, పర్లపల్లిరవి, బండారి ప్రవీణ్, నగేష్ తదితరులున్నారు.

# దేవాలయ కళ్యాణంలో విషాదం

**11ఏళ్ల బాలిక కరెంట్ షాక్‌తో మృతి**

**కొడిమ్యాల గ్రామంలో జరిగిన ఘటనపై కేసు నమోదు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ వేడుకలో జరిగిన విషాద ఘటన గ్రామాన్ని కలచివేసింది. స్థానిక తిప్పర వేణి నాగరాజు (38), ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు, నవంబర్ 26న కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వివరించిన ప్రకారం తన పెద్ద కూతురు తిప్పర వేణి మధుశ్రీ (11) నవంబర్ 25వ తేదీ రాత్రి జరిగిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సమయంలో కరెంట్ షాక్‌కు గురై మృతిచెందింది. ఫిర్యాదు వివరాల ప్రకారం రాత్రి 10గంటల 45ని. సమయంలో దేవాలయంలో గల మెట్ల వద్ద ఇతర చిన్నారులతో కలిసి ఆడుకుంటున్న మధుశ్రీకి, కళ్యాణోత్సవం కోసం అమర్చిన అలంకరణ ఎలక్ట్రిక్ లైటింగ్ వైర్లు మెడకు తగిలి తీవ్ర ఎలక్ట్రిక్ షాక్ తగిలింది. వెంటనే కుటుంబ సభ్యులు, భక్తులు ఆమెను కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ, స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ప్రాణం కోల్పోయినట్లు తెలిపారు. తన కూతురు మృతికి కారణం దేవాలయం మేనేజ్‌మెంట్ పర్యవేక్షణ లోపం, భద్రతా నియమాలు పాటించకపోవడం, లైటింగ్ అమరిక చేసిన వ్యక్తి నిరక్ష్యం అని ఫిర్యాదులో తండ్రి పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన కొడిమ్యాల పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో సాక్ష్యాలు సేకరిస్తూ, వేడుకలో లైటింగ్ ఏర్పాటు చేసిన వారిపై, అలాగే దేవాలయ నిర్వహణపై నిరక్ష్యం కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. గ్రామంలోని వేడుక వేళలో చోటుచేసుకున్న ఈ విషాదం స్థానికులను తీవ్రంగా కలతపరిచింది.

# విదేశాల్లోఉద్యోగం పేరిటమోసం

**నిందితుడికి మూడేళ్లు జైలు శిక్ష**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

విదేశాల్లోఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన నిందితునికి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష పడ్డట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ బుధవారం తెలిపారు.వివరాల ప్రకారం మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన బట్టు ఎల్లయ్య ను వల్లంపట్ల గ్రామానికి చెందిన నిందితుడు ఎర్రవెల్లి భూమయ్య ఉపాధి కోసం ఇరాక్ పంపిస్తానని నమ్మబలికి 71వేల రూపాయలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.బాధితునికి ఇరాక్ వీసాఇవ్వకుండా దుబాయ్ టూరిస్ట్ వీసా ఇప్పించి ఎల్లయ్యను దుబాయ్ కి పంపించాడు.దుబాయ్ వెళ్లిన తర్వాత రెండు నెలలకే అక్కడి ప్రభుత్వం ఎల్లయ్యను ఇండియాకి పంపించింది. మోసపోయామని గ్రహించిన బాధితుడు ఎల్లయ్య , నిందితుడునీ డబ్బులు అడగగా డబ్బులు ఇస్తానని ఒప్పుకొని ప్రామిసరీ నోటు రాసి ఇచ్చాడు. కానీ ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఎల్లయ్య అతని భార్య లక్ష్మి ఇద్దరు ఇల్లంతకుంట పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఇల్లంతకుంట పోలీసులు భూమయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి కోర్టులో చార్జిషిటు దాఖలు చేశారు.కోర్టు కానిస్టేబుల్ తిరుపతి కోర్టులో సాక్ష్యం ప్రవేశపెట్టగా బుధవారం నిందితునికి న్యాయమూర్తి కఠిన కారాగార శిక్షతోపాటు15 వందల జరిమానా విధించినట్లు ఎస్ ఐ తెలిపారు.

# జిల్లా స్థాయి కబడ్డీలో గాలిపల్లి బాలికలు ప్రథమం


ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్ లో మండలములోని గాలిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రథమ స్థానం సంపాదించినట్లు ప్రధానోపాధ్యాయులు పావని తెలిపారు. చెక్కపల్లిలోబుధవారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన జట్టుకు అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ బట్టు పద్మ,వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు,ఈతరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్,ఎంద్ర సాయి గణేష్,సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు అభినందించారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:




కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కే వేణు మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ తిరుపతి, కళాశాల అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్, నర్సయ్య, సుమన్, దీక్షిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో పంచాయతీ ఎన్నికల సైరన్

**నామినేషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఎన్నికల షెడ్యూల్‌ను స్పష్టం చేస్తూ, మోడల్ కోడ్ అమల్లోకి వచ్చినట్లు హెచ్చరించారు. పార్టీల నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరైన ఈ సమావేశం ఎన్నికల వేడి ఏ స్థాయికి చేరిందో స్పష్టంగా తెలిపింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం రెండో విడతలో పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు ఉదయం 10 గంటల 30ని. నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. డిసెంబర్ 3న పరిశీలన, 4న అప్పీలు, 5న తీర్పులు, 6న ఉపసంహరణకు చివరి రోజు అని స్పష్టం చేశారు. మొత్తం ఏడు కేంద్రాల్లో ఆర్వీ, తిఆర్వీ ల పర్యవేక్షణలో నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.

# సందేశాత్మక చిత్రం కలివి వనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



రాజ్ నరేంద్ర దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కలివి వనం సేవ్ ఫారెస్ట్ సేవ్ లైఫ్ అనే నినాదంతో రూపొందించిన చిత్రం అని ముందుతరాలకు ఇది చాలా ఆలోచించేవిధంగా ఉంటుందని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు కొనియాడారు. బుధవారం స్థానిక శ్రీనివాస థియేటర్ ప్రదర్శిస్తున్న సందర్భంగా ఈ కలివి వనం చిత్రంలో నటించిన జగిత్యాలకు న్యాయవాది నటుడు భూసారపు శ్రీనివాస్ గౌడ్ ను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిషత్తులో మరిన్ని చిత్రాలలో నటించి జగిత్యాల జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, విశ్వ బ్రాహ్మణ సేవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సంకోజి వెంకట రమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, పడాల సత్యం, జగిత్యాల జిల్లా పోపా కార్యదర్శిదండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవము

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

సామాజిక సమరసత వేదిక పట్టణ శాఖ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న ఉపాధ్యక్షులు సింహరాజు సూర్యనారాయణ పట్టణ అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్ చారి, ఇల్లందుల పురుషోత్తం, మండలోజు ఉదయ భాస్కర్, చింత భూమన్న, కైలాసం, శ్రీపాద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**కోనరావుపేట ప్రభాతవార్త:**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొనరావుపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లలో అంగూరి రంజిత్ ఆధ్వర్యంలో రాజ్యాంగంపై సెమినార్ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు రాజ్యాంగ పీఠికను పంపిణీ చేసి ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగూరి రంజిత్ మాట్లాడుతూడాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కృషితో ప్రపంచంలోనే సమగ్రమైన రాజ్యాంగం రూపుదిద్దుకుందని, సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా హక్కుల సాధనలో ఆయన ఆలోచనలు దేశానికి పునాది అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజయ్య, అధ్యాపకులు సహనా, గంగ నరసయ్య, శివారెడ్డి, కనకయ్య, వేణు, శ్రీనివాస్, ప్రసాద్ విద్యార్థులు జాషువా పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## శ్రీ విజయ సాయి సెంట్రల్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని శ్రీ విజయ సాయి సెంట్రల్ స్కూల్ లో మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు రాజ్యాంగపై అవగాహన కలుగుతుందని రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు అలాగే ప్రతి ఒక్కరికి భారతీయుడిగా హక్కుల గురించి తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఎన్నికలు జరిగే ఓటింగ్ మరి ఓటు హక్కు పై అవగాహన వంటి కార్యక్రమాల పై అవగాహన కల్పించడం జరిగిందని కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ... చరిత్రలోని విషయం భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 26న జరుపుకుంటారు. 1979లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబరు 26న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు.1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను



చేపట్టింది. కమిటీ సభ్యులు 1949 నవంబరు 26వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారు. అది 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం జరుగుతుంది కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26వ తేదిని జాతీయ న్యాయదినోత్సవంగా ఎంచుకున్నారు. ఈ దినోత్సవం నాడు న్యాయవాదులు సమావేశమై న్యాయాన్ని కాపాడుతామని న్యాయ ప్రతిజ్ఞ చేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పుల్ల శ్రీరామ్ గౌడ్, ఉపాధ్యాయులు మంజుల,రాణి, సఫా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

### ఎంపీడీఓ సురేష్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోత్కురి సురేష్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ గ్రామ పంచాయితీలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో..ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల్లో మెటుపల్లి మండలంలో ఈనెల 27 నుండి 29 తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని,మండలంలో 23 గ్రామ పంచాయితీలకు,212 వార్డ్ లకు 8 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు నామినేషన్ పారంను జాగ్రత్తగా నింపాలని, అనుమానాలు ఉంటే హెల్ప్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు నామినేషన్ తప్పుగా పూరించినట్లయితే వారి అప్లికేషన్ ను తిరస్కరించడం జరుగుతుందని,అభ్యర్థులు జాగ్రత్త గా నింపాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఖాతా తీసుకోవాలని, ఆ కొత్త ఖాతా ద్వారా మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలి అని, పాత ఖాతా నడవదు అని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ నర్సింహ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల తిరుపతి రెడ్డి, తెలంగాణ జన సమితి అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్, నాయకులు ఆకుల రాజారెడ్డి, బద్దం శేఖర్, సధిరం గంగాధర్, నేరెళ్ల శ్రీధర్, ఎల్ల చంద్రయ్య, బొల్లె నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**75 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ల గుర్తింపు**

**శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు**

**రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు**

**మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యం లో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచా యతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజక వర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారంఫేజ్1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజక వర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాఫేజ్2 లో 144 గ్రామాలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియ మించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు.

మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ఒక మహోన్నత గ్రంథం

### సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు



**మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** భారత రాజ్యాంగం ఒక మహోన్నత గ్రంథం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి న్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక దేశాల రాజ్యాంగాల్ని అధ్యయనం చేసిన అనంతరం రూపొందించుకున్న గొప్ప రాజ్యాంగం మనది అని అన్నారు. భారత రాజ్యాంగం వలనే, దేశంలో భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు కలిసి ఉన్నాయని అన్నారు. అనంతరం న్యాయవాదుల చేత ఆయన రాజ్యాంగం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శులు బిగుల్లా శంకర్, మెడిచెల్మల సుమలత, మన్నె గంగాధర్, గజభీంకర్ వెంకటేష్, గురిజెల గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రామకోటి పుస్తకాలను అందజేసిన భక్తులు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు భక్తులు రాసిన రామకోటి పుస్తకాలను శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు రామకోటి నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య కు అందజేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన ఆవు నూరి శ్రీలక్ష్మి సత్యనారాయణ, కోటగిరి పద్మ శ్రీనివాస్, ఎలిగేటి పద్మ వెంకటేశం, దంపతులు రాసిన రామకోటి పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా చీకట లచ్చయ్య మాట్లాడుతూ రామకోటి రాసిన భక్తులకు రాముని ఆశీస్సులు ఎల్లవేళల ఉంటాయని తెలిపారు మరికొందరు భక్తులు పరిగెత్తున పూర్తి చేసి రామకోటి పుస్తకాలను అందజేయాలని సూచించారు

## సుబ్రహ్మణ్య షష్టి ప్రత్యేక పూజలు

**రాజపేట, నవంబర్ 26, ప్రభాతవార్త** సుబ్రహ్మణ్య షష్టి ప్రత్యేకమైన రోజు సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. అయ్యప్ప మాల ధారణ భక్తులు మంచాల భద్రయ్య, నంగునూరు రాజు, సంధిల భాస్కర్, బెజగం శ్రీనివాసులు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు పూలమాలలతో అలంకరణ ప్రత్యేక భజనలు మంగళహారతులు కార్యక్రమాన్ని చేపట్టి సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలి

### జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. బుధవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నా అనంతరం పోలీసు అధికారులు,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాధమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తూ



దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. పజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు రవి,మధుకర్ ఆర్.ఐ యాదగిరి,అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,ఎస్.ఐ లు కిరణ్, జ్యోతి,సాయి కిరణ్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అందించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

**సిరిసిల్ల టౌన్ , ప్రభాత వార్త :**



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల సమస్యలపై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం , అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని , మున్సిపల్ కార్మికులకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆన్లైన్ పోర్టల్ లో మున్సిపల్ లో పనిచేస్తున్న ఉద్యోగ , కార్మికులందరి పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈ.ఎస్.ఐ కార్డులు అందించి వైద్య సదుపాయాలు కల్పించాలని , మున్సిపల్ కార్మికులకు ఒంటి పూట పని విధానం అమలు చేయాలని , కార్మికులందరికీ మున్సిపల్ ద్వారా ఐడెంటిటీ కార్డులు అందించి బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పి.ఆర్సి బకాయి డబ్బులు వెంటనే అందించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , నక్క దేవదాస్ , సందుపట్ల పోచమల్లు , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , టౌన్ అధ్యక్షులు ఏర్పుల బాలయ్య , బాబా కిషన్ , గడ్డం విజయ , ఉమ , మమత , మల్లేశం , నరేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని అనంతారం,అనంతగిరి, సిరికొండ గ్రామాలలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ బుధవారం పరామర్శించారు.తన ప్రగాఢ సాను భూతి తెలిపారు.అనంతరం ఆయా గ్రామాలలో రసమయి కలియ తిరుగుతూ యువకులను, గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను,గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధం వేణు, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



76 వ భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండల పరిధిలోని లింగన్నపేట దమ్మనపేట తదితర జిల్లా పరిషత్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. వివిధ కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అత్యాధునిక వైద్యం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



అత్యాధునిక వైద్య పరికరాలతో చిన్న పిల్లలకువైద్య సేవలు అంది స్తామని డాక్టర్ వీరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డాక్టర్ జగన్ మోహన్ రావు హాస్పిటల్ లో చిన్నపిల్లల ఆసుపత్రిని నూతనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎ. వీరేష్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చిట్టి కిషన్ రెడ్డి,మాజి ఎంపిపి అయిలయ్య యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆనందరెడ్డి, గొడుగు నర్సయ్య, ఒగ్గు రమేష్,గజ్జెల రాజశేఖర్ గౌడ్,చల్ల నారాయణ, అంతగిరి వినయ్ కుమార్,బాల్ రాజ్, సాధుల్,కార్తీక్,బాబు సింగ్,కీసరి సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని వివరిస్తూ బిజెపి నాయకులు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో కరపత్రాల కార్యక్రమం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి ఆదేశాల మేరకు కరపత్రాలు పంపిణీ చేస్తూ గత ప్రభుత్వాల పనితీరును వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర అధికారం ప్రతినిధి కుక్కు దేవేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింలు, నాయకులు నాగరాజుగౌడ్, డాక్టర్ సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రమేష్, శంకర్, నవీన్, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.




## మోడల్ కోడ్‌పై సమావేశం

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

తంగళ్ళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్నికల షెడ్యూలు, నామినేషన్ పత్రాలు సమర్పించుట,వాల్ రైటింగ్ సభలు, సమావేశాలు నిర్వహించుట,ప్రచారం ఇతర అంశముల పై ఎంపీడీవో పలు పార్టీల నేతలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమరంకు మండల కాంగ్రెస్ సిద్ధం

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం తంగళ్ళపల్లి మార్కండేయ దేవాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందిస్తున్న తరుణంలో ప్రతి సంక్షేమ పథకాన్ని,అభివృద్ధి పలాలను ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వం చేసిన దోపిడీని అహంకార పూరిత పాలనను ఎండగడుతూ గడప,గడపకు ప్రచారం నిర్వహించాలన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో రిజర్వేషన్ల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యదర్శులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులుగా అబ్దుల్ రహీం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**మండల టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం టి యూ డబ్ల్యూజే ఐజేయు గంభీరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా టియూడబ్ల్యూజే ఐ జేయు లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు రేగుల దేవేందర్, సహాయ అధికారిగా గాండ్ల రవీందర్ లు వ్యవహరించారు. టియూడబ్ల్యూజె ఐజేయు మండల అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆసిఫలీ సాదత్, షేక్ షబ్బీర్, చేపూరి సంతోష్ చారి లు ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవానికి సభ్యులు ప్రయత్నించి నప్పటికీ ఫలితం లేకపోయింది. పోటీలో 20 ఓటర్ల గాను 19 ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లలో 10 ఓట్లు అబ్దుల్ రహీంకు రాగా ప్రత్యర్థి అభ్యర్థి బొంగు మల్లేశం కు 9 ఓట్లు పోలై ఒక్క ఓటు ఆదిక్యత తో అబ్దుల్ రహీం గెలుపొందారు. గెలుపొందిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో పాప గారి యాదగిరిగౌడ్, ఎర్ర శ్రీనివాస్, నారాయణ, ఉమ్మారెడ్డి శంకర్ రెడ్డి, పెద్దిరాజు, బ్రహ్మాచారి, రాజు, నరేష్ చారి, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందిద్దాం

◆జిల్లా ఎస్పి అశోక్ కుమార్

◆జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్పూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ˇభారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం



పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాన్నిగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు,సైదులు ఆర్ ఎస్ ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

–75 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల గుర్తింపు

–శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

–మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు

–రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు

–మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు

–జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారంఫేజ్1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాఫేజ్2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ మరియు నామినేషన్ పత్రాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆద్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు మధుసుధన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన అదనపు ఎస్పీ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాకు నూతన నంగా కేటాయించిన జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వ కంగా కలిసి పూల మొక్క ను అందించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ముఖ్య కార్యనిర్వహణ అధికారి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బుధవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి కార్యాలయ రికార్డులను పరిశీలించారు, కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్స్ నిర్వహణ ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు ఈ తనిఖీల్లో సీఈవో గౌతంరెడ్డి ఎంపీడీవో వి. విజయలక్ష్మి సూపరిండెంట్ శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ న్యాయ దినోత్సవం

*కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:*

జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు మంగళవారం పట్టణంలో మార్థాన్ ర్యాలీని నిర్వహించారు. అందులో జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ పాల్గొన్నారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులతో మార్తాన్ ర్యాలీ కోర్టు నుండి ఆర్ అండ్ బి




గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి గీతాభవన్ మీదుగా జిల్లా కోర్టు వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ 2015 లో ముంబైలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన ప్రధాని మోడీ, ఆ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకునేందుకు పిలుపునివ్వగా అప్పటినుండి దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రాజ్యాంగం లేకపోతే ప్రతి పౌరునికి దక్కాల్సిన హక్కులు దక్కేవి కాదన్నారు. దేశ నిర్మాణంలో న్యాయ వ్యవస్థ పాత్ర రాజ్యాంగం అందించిన హక్కులు, విధులను గురించి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులకు జిల్లా జడ్జి శివకుమార్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, కార్యదర్శి సిరికొండ శ్రీధర్ రావు, న్యాయవాదులు మధుసూదన్ రావు, ముత్యాల తిరుపతిరెడ్డి, కిరణ్ సింగ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్

*కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:*

క్రీడలతో విద్యార్థులకు వినోదంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని, విజయాలను చాలా సులువుగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణం, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని, వారికి వివిధ క్రీడల గురించి సమగ్రంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. తల్లి తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించాలని, విజయం సాధించే విధంగా ప్రేరేపించాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను వివిధ సందర్భాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖోఖో, కబడ్డి, హ్యాండ్బాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, వ్యాయమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవ పంచాయతీలకు రూ.20 లక్షల నజరానా

### ఏకగ్రీవాలపై దృష్టి సారించండి

### కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి పిలుపు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

వచ్చే నెల రెండో విడుతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీల అభివృద్ధికి రూ. 20 లక్షలు ప్రోత్సాహంగా అందజేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపైననే దృష్టి సారించాలని ఆయన కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేస్తానని, ఆ నిధులతో ఆయా గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టవచ్చున్నారు. మెజార్టీ సంఖ్యలో సర్పంచులుగా



గెలిపించుకోవడం ద్వారా పంచాయతీలపై పట్టు సాధించాలన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, సర్పంచులుగా మనవారిని గెలిపించుకోవడానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలంటేనే ప్రత్యర్థులతో పోటపడటమని, అలాంటప్పుడు గెలుపు అవకాశాలు ఉన్నవారిని మాత్రమే పోటీకి నిలపాలే తప్ప అందరూ పోటీపడకూడదన్నారు. ఎన్నికల సమీపంలో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఏమాత్రం జాప్యం జరగొద్దని, అందరి సమన్వయంతో అభ్యర్థుల జాబితా ఖరారు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, శంకపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటకుంటే ప్రతిపక్షాల ముందు పలచనవుతామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపు మనందరి లక్ష ్యం కావాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో వివాదాలకు తావివ్వొద్దన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మి ్మనారాణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్, నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్, ముక్కిస రత్నాకర్ రావు, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బి. రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి, గట్టు తిరుపతి, చింతిరెడ్డి పద్మ, మొలంగూరి సదానందం, నేరెళ్ల సంతోష్, ఎగ్గని రమేశ్, రాయిని రమేశ్, గాజుల శ్రీనివాస్, మహేశ్, పవన్ కుమార్, జంపయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఏవో సుధాకర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారంకరీంనగర్ లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్



మ్యూజియం కరీంనగర్లో ఉండడంతో ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి పెట్టారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలన్నారు. 15 రోజుల్లోగా మ్యూజియం ఆధునీకరణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు...

## ప్రభుత్వ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

*మానకొండూర్ , ప్రభాతవార్త:*

మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డా. రీ. వీరస్వామి మాట్లాడుతూ "రాజ్యాంగ రచన" గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు, అదే విధంగా రాజ్యాంగ గొప్పతనాన్ని గూర్చి కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మేకిన్ ఇండియాను ప్రోత్సహించండి..

## బిజెపి రాష్ట్ర నాయకులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశ ఆర్థిక బలోపేతానికి దేశంలోని ప్రతి పౌరుడు స్వదేశీ ఉత్పత్తులపై మక్కువ పెంచుకుని మేకిన్ ఇండియాను ప్రోత్సాహించాలని రాష్ట్ర బిజెపి నాయకలు గుగ్గిళ్ల రమేష్, గుజ్జ శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు మాట్లాడుతూ విదేశీ వస్తువులపై మోజు తగ్గించుకోవాలని, స్వదేశీ ఉత్పత్తులకు చేయుతనివ్వాలని వారు విజ్ఞప్తి చేసారు. ఆత్మ నిర్బర భారత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన



కార్యక్రమానికి జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల బిజెపి పార్టీ శ్రేణులు హజరైయ్యారు. దేశీయ ఉత్పత్తులను మేకిన్ ఇండియాను ప్రోత్సహించినప్పుడే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉందని బిజెపి



నేతలు పేర్కొన్నారు. ఆత్మ నిర్బర్ భారత్ సంకల్ప అభియాన్ ఇంటింట స్వదేశీ.. ప్రతి ఇంట స్వదేశీ వర్క్ షాపు నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాల్గోవ స్థానంలో ఉన్న భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక సంపన్న దేశంగా మొదటి వరుసలో నిలపాలన్న సంకల్పంతో ఆయన చేస్తున్న కృషికి ప్రతి భారతీయుడు చేయుతనివ్వాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. స్థానికంగా పరిశ్రమలకు మద్దతు అందించడానికి మోది ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశ ప్రధాని మోది పిలుపుతో స్వదేశీ ఓ ప్రజాద్యమంగా మారిందన్నారు. సెప్టెంబర్ 25న దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్బంగా ప్రారంభమైన స్వదేశీ ప్రచార ఉద్యమం డిసెంబర్ 25న భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ జయంతి వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రంగు భాస్కరాచారి, నర్సంహారాజు, పుప్పాల రఘు, ఓబిసి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్‌రావు, గణేష్, రాజ్‌కుమార్, విజయ్, శీల జయప్రకాష్, కొండ్ల పాపయ్యలతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హుజురాబాద్ డివిజన్‌లో..

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్ పరిధిలో న్యాయమూర్తులు, మేధావులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హుజురాబాద్ కోర్టులో సబ్ జడ్జి పిబి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద ఎత్తున కోర్టు నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌక్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సబ్ జడ్జి పిబి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలయ్యేల చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అదే విధంగా ప్రతి పౌరుడు హక్కులతో పాటు పౌరులందరు హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాలని జడ్జి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయిశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై అరుణ్‌కుమార్, ఎజిపి గుర్రం శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, కేతిరి

శ్రీనివాస్‌రెడ్డి, బండి రవీందర్, కొత్తూరి రమేష్, మట్టెల తిరుపతి, శివరామకృష్ణ, బాగోతం కుమారస్వామి, తాళ్ల శ్రీనివాస్, ఎం విక్రమ్, సిహెచ్ బానుకిరణ్, శ్రీరాం, శీరిష, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**జమ్మికుంటలో..**

జాతీయ న్యాయ దినోత్సవం సందర్బంగా జమ్మికుంట పట్టణంలో బుధవారం న్యాయవాదులు మొలుగూరి సదయ్య, వంగల పవన్‌కుమార్, నూతల శ్రీనివాస్, వంశీకృష్ణ మరికొంత మంది న్యాయమూర్తులతో కలిసి జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మూడు సింహాల చిహ్నంతో ఉన్న భారత రాజ్యాంగం లోగో కూడిన హుజురాబాద్ న్యాయమూర్తుల పేర్లతో ఎంబ్రాయిడరీ మిషన్‌తో వేసిన ఫోటోను న్యాయవాదులు న్యాయమూర్తికి అందజేసారు. మోత్కులగూడెం చౌరస్తా రాజ్యాంగం దినోత్సవం సందర్బంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన వారిలో స్థానిక తహసిల్దార్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, కోడిగూటి మొగిలి, తిరుపతి శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, పాతకాల అనిల్, బుడిగే శ్రీకాంత్‌లతో పాటు పలువురు రాజకీయ పార్టీల నేతలు నివాళులు అర్పించారు. అదేవిధంగా హుజురాబాద్ ప్రభుత్వం బాలికల పాఠశాల, జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.





## సత్యమన్న.. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం.. ఒడితల ప్రణవ్

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంను..

### సన్మానించిన హుజురాబాద్ నేతలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు రెండు సంవత్సరాల కాలంలోనే అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రేపు జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి అన్ని స్థానాలను కైవసం చేసుకుందామని, మీ వెంట ముందు వరుసలో హుజురాబాద్ నియోజకవర్గం మీకు వెన్ను, దన్నుగా నిలుస్తుందని కొత్తగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆయన పార్టీ శ్రేణులు జిల్లా నేతకు భరోసా ఇచ్చారు. బుధవారం కరీంనగర్‌లోని డిసిసి అధ్యక్షులు సత్యం నివాసంలో ఆయనను కలిసి, మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మనించారు. ఈ సందర్బంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందుతున్నాయని, మరింత స్థానిక ఎన్నికల్లో జనంలోకి పోయి ప్రజల మద్దతు కోరుతామని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని నియోజకవర్గంలో గడప గడపకు వివరిస్తామని హుజురాబాద్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిపిసిసి నాయకులు సాయిని రవి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులు పర్శురాంరావు, సీనియర్ నాయకులు దేశిని కోటి, కోల్లూరి కిరణ్, పూదరి శివకుమార్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్మానించినవారిలో ఉన్నారు.



# హుజూరాబాద్ వార్త

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు..

### చెంజర్లలో రాజేష్ గౌడ్ విగ్రహం ఏర్పాటు..

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్..

మానకొండూరు, ప్రభాతవార్త:

అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్టం ఏర్పాటు అయిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. బుధవారం చెంజర్ల గ్రామంలో తెలంగాణ అమరవీరుడు సుధాగోని రాజేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీ



రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు , రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుడైన రాజేష్ గౌడ్ త్యాగ ఫలితాన్ని రాష్ట్ర ప్రజలు మరువలేరన్నారు. మృతి చెందిన రాజేశం గౌడ్ తల్లిదండ్రులు నిర్మల వీరస్వామి గౌడ్ గొప్పవారని కొనియాడారు. తెలంగాణ అమరవీరుడు సుధ గోని రాజేష్ గౌడ్ విగ్రహాన్ని చెంజర్ల గ్రామంలో గతంలో ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా విగ్రహాన్ని తొలగించి మళ్లీ నూతన విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ బొల్ల మురళి, జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి గోపగాని నవీన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గడ్డి రేణుక గణేష్, చంద్రమోళి, గోపాల్ రెడ్డి, నెల్లి మురళి, రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

### ఎంఈఓ మధుసూదనాచారి..

### పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడాలు..

మానకొండూర్ ,ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మానకొండూరు మండల విద్యాధికారి మధుసూదనాచారి అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలను కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, ఫుట్ బాల్, అథ్లెట్స్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మధుసూదనా చారి పాల్గొని క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## న్యాయ పర చిక్కులను సాకుగా చూపుతూ బిసి రిజర్వేషన్లను ఆపుతున్నారు

**-జిఓ 9 రద్దు చేయడం అన్యాయం**
**-బిసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి ఉషా**
**-కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**



పెద్దపల్లి, ప్రభాతవార్త: బిసిలకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలతో సంబంధం లేకుండా మద్దతు లభించిందని, అయినా న్యాయపర చిక్కులను సాకుగా చూపుతూ బిసి రిజర్వేషన్లను అగ్రవర్ణాలు ఆపుతున్నాయని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి ఉషా దుయ్యబట్టారు. బుధవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మాట తప్పిందని మండిపడ్డారు. జీవో9 రద్దు చేసి, కొత్త జీవోను ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ కుటిల నీతికి అద్దం పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42శాతం రిజర్వేషన్లు జనాభా పరంగా బీసీలకు హక్కుగా దక్కాల్సి నవని, అవి పాలకులు వేసే భిక్షం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ బిసి తీవ్రంగా ప్రతిఘటించాలని ఉషా పిలుపునిచ్చారు. ప్రతి ఇంటినుండి ఒక బిసి యోధుడు బయటకు వచ్చి సత్తా చాటాలని ఆమె కోరారు. ఈ నిరసనలో వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, వైస్ చైర్మన్ కొండి సతీష్, కన్వీనర్లు సతేంద్ర కొమురయ్య, భూమేష్, ఆసరి రాజయ్య యాదవ్, కన్న రమేష్ గౌడ్, తోట రాజ్ కుమార్, భూమయ్య, కొండయ్య, అలువాల రాజేందర్, కలవేన రాజేందర్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## యేసు చూపిన మార్గంతోనే సమాజంలో శాంతి

**ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: యేసు చూపిన మార్గంతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని కరీంనగర్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ ఎస్.సుదర్శన్ అన్నారు. బుధవారం యైటింక్లయిన్ కాలనీలోని సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చిలో ప్రెసిబిటర్ కె.బ్యూలా వాట్సన్ అధ్యక్షతన సపోస్ క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా కరీంనగర్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ ఎస్.సుదర్శన్ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రీస్తు జనన విశిష్టత ఆయన లోకానికి నేర్పిన శాంతి ప్రవచనాలపై వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్, యూత్, స్త్రీల మైత్రి వారు ఆలపించిన ప్రత్యేక కీర్తనలు, బైబిల్ స్కిట్ అనంతరం కాంప్ ఫైర్ ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ చైర్మన్ కె. వాట్సన్, ఐజిసిసి గ్రూప్ ఉమెన్స్ సెక్రటరీ డోర్కా, సెక్రటరీ జాన్ సుందర్, ట్రెజరర్ డి.అబ్రహం, కె.డేవిడ్ రాజు, జి.శ్రీనివాస్, బి.శామ్యూల్ రాజ్, ఐ.రత్నకుమారి, సిహెచ్.సునీత, ఎం.దీపిక, ఎం.జ్యోతి తదితరులున్నారు.

# నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: యైటింక్లయిన్‌కాలనీలోని సంతోష్ నగర్‌కు చెందిన మూల వెంకట్ రెడ్డి (74) మరణించగా నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. వెంకట్ రెడ్డి మరణంతో మృతుని కుటుంబం శోకసంద్రం మునిగింది. నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సలహాదారు మారెల్లి రాజిరెడ్డి అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి వారి నేత్రాలను దానం చేయడానికి భార్య సూరమ్మ, కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, కూతురు నవ్య భాస్కర్ రెడ్డి అంగీకారం తెలిపారు. దీంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , గౌరవ సలహాదారు మారెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మృతుని నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, కిషన్ నాయక్, అనుము రాములు, ప్రకాష్ రెడ్డి తదితరులున్నారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి వెంకట్ రెడిడ్డి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కేవీఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్డి కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంత రాములు, నూతి సురేష్ అభినందించారు.

## రిజర్వేషన్ల కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం

**-బిసి జాతీయ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్**




పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ మండిపడ్డారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం బిసి సామాజిక ఉద్యమకారుడు కొమటిపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం నుండి 22 శాతానికి తగ్గించడమే కాకుండా, 17శాతం కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. 12,728 స్థానాలకు గానూ బిసిలకు కేవలం 2,178 స్థానాలు మాత్రమే కేటాయించి దాదాపు 2,500 స్థానాలను బిసిలకు దక్కకుండా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కంటే కూడా బిసిలకు తక్కువ కేటాయింపు జరపడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల చూపెడుతున్న కపట ప్రేమ బహిర్గతం అయ్యిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కొంకటి శ్రీనివాస్, బిసి సంఘర్షణ సమితి నాయకులు బూర్ల ధనంజయనేత, జిల్లా కోఆర్డినేటర్ నాగులమల్యాల వారి, సామాజిక బిసి ఉద్యమకారుడు భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తేజభరితంగా రాజ్యాంగ దినోత్సవం

**-ఎన్టీపీసీ రామగుండం, (తెలంగాణ)లో ఘనంగా వేడుకలు**
**-ఈడీ చందన్ కుమార్ సామంతచే అంబేద్కర్‌కు నివాళులు**





గోదావరిఖని, ప్రభాతవార్త: ఎన్టీపీసీ రామగుండం మరియు తెలంగాణ యూనిట్ల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం అత్యంత ఆసక్తికరంగా, దేశభక్తితో కూడిన వాతావరణంలో నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని కాకతీయ ఆడిటోరియం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, నివాసితులతో నిండిపోయింది. ఈ సందర్భంగా దేశ రాజ్యాంగం యొక్క మూల స్తంభాలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల తమ నిబద్ధతను అందరూ పునరుద్ఘాటించారు.ఉదయం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం, తెలంగాణ) చందన్ కుమార్ సామంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ (బాబా సాహెబ్) .. సామంత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ వేడుకలో సచ్‌దేవా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక (స్కిట్) ప్రత్యేకంగా నిలిచింది. రాజ్యాంగ హక్కులు, విధులను వివరిస్తూ, సందేశాత్మకంగా సాగిన వారి ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమం చివరలో, ఈడీ చందన్ కుమార్ సామంత మాట్లాడుతూ, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ దాని ఆదర్శాలను తమ వృత్తి, వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలో తప్పకుండా పాటించాలని ఆయన ఉద్బోధించారు.

## భారత రాజ్యాంగంతోనే ప్రజానీకానికి సర్వ హక్కులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాలలో జిల్లాలో బీసీ ఎస్సి ఎస్టీ (జాక్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే సర్వ హక్కులు పొందామని రాజ్యాంగం ద్వారానే బీసీ ఎస్సీ ఎస్టీ సమాజమంత రాబోయే రోజుల్లో మన పిల్లలు మన సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలంటే రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సూచించారు.జిల్లా అధ్యక్షులు మానాల కిషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అష్రఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీను పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ రాపర్తి రవి, చిట్టాలనారాయణ, ఉపేందర్, శివ, శెట్టి రాజేశ్వర్, పెండం గంగాధర్, గంగిపల్లి శేఖర్, చిగుర్ల మల్లయ్య,గాజుల నాగరాజు,

## సింగరేణి ఆర్జీ 2 జిఎం ఆఫీస్ ముందు ధర్నా



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకు వచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారుతారని, హక్కులు హరించబడుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మిర్యాల రాజిరెడ్డి, అయిలి శ్రీనివాస్, ఎల్. ప్రకాష్, జె.రవీందర్, రాజా రత్నం, ప్రవీణ్, ఉల్లి మొగిలి, సత్యనారాయణ రెడ్డి, రాజయ్య, బేతి చంద్రయ్య, వెంకటేష్, హరిప్రసాద్, సాంబ శివ రావు, శశికాంత్, తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



గోదావరిఖని ,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది , విద్యార్థి నులు రాజ్యాంగ ప్రవేశిక చదివారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**42 శాతం బీసీ రిజర్వేషన్ ఏమైంది**

**బిల్లు గవర్నర్ పంపించి బదనం చేస్తున్నారు**

**ఎన్నికల హామీలు విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



చొప్పదండి ప్రభాతవార్త,రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలను మోసం చేసిందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో బుధవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు రిజర్వేషన్ బిల్లును గవర్నర్కు పంపించి బదనం చేస్తున్నారని తెలిపారు బడుగు బలహీన వర్గాలను కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసం చేస్తుందని ఆరోపించారు గత ఆరు నెలల నుండి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంటూ హడావుడిగా నోటిఫికేషన్లు జారీ చేశారని తెలిపారు కేంద్రం నుంచి వచ్చే మూడు వేల కోట్లు తిరిగి వెళ్లే అవకాశం ఉందని అందుకే ఎన్నికలకు సిద్ధమైందని అన్నారు అధికార పార్టీకి తెలంగాణలో బలమైన ప్రతిపక్ష పార్టీగా బిజెపి నిలుస్తుందని స్థానిక సంస్థలలో అన్ని స్థానాలలో పోటీ చేస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని పింఛన్లను 4 వేలకు పెంచలేదని రైతులకు రుణమాఫీ చేయలేదని కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేదని అన్నారు ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు రైతులకు బోనస్ డబ్బులు ఇస్తామని చెల్లించలేదని తెలిపారు ఎన్నికలంటేనే డబ్బు మాయంగా చేసిందని అన్నారు జూబ్లీ ఎన్నికలలో వందల కోట్లను ఖర్చు చేశారని తమ పార్టీలో ఉన్నవారు సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తారని 20 నుండి 30 సంవత్సరాలకు పైగా పనిచేసిన నాయకులే తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు బిజెపిలో ఎక్కువగా మధ్యతరగతి వాళ్లే ఉంటారని స్థానిక సంస్థలలో ప్రజలు వారిని గెలిపించాలని అన్నారు డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు నైతిక విలువలు కలిగి ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు గ్రామాలకు కేంద్రమే నిధులను అందజేస్తుందని అన్నారు ఉపాధి హామీ నిధులు గాని రోడ్ల నిర్మాణానికి గాని కేంద్రమే నిధులను విడుదల చేస్తుందని ఇందిరమ్మ ఇంటికి కేంద్ర ప్రభుత్వం లక్షన్నర రూపాయలను అందిస్తుందని పేర్కొన్నారు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు 10 లక్షలు అభివృద్ధినిధులు మోడీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు చొప్పదండి రామడుగు గంగాధర మండలాలలో మొదటి విడతగా ఎన్నికలను నిర్వహిస్తున్నారని అందిస్థానాలలో బిజెపి అభ్యర్థులను నిలుపుతామని అన్నారు ప్రజలు బిజెపి కి పట్టం కట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్ , కరీంనగర్ ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, మాజీ సర్పంచులు గంటల రమణారెడ్డి గుడిపాక సురేష్ మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ గొల్ల గట్టయ్య మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి చల్ల అనుష్ కాయిత సాయి జక్కుల అంజయ్య మహేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## తైక్వాండో పోటీలలో విద్యార్థులకు పథకాలు

చొప్పదండి ప్రభాతవార్త,



ఈనెల 20వ నుండి 23 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలి జిల్లా లో నిర్వహించిన జాతీయస్థాయి సీనియర్ కేడిట్ ఛాంపియన్‌షిప్ లో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన తైక్వాండో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 2 గోల్డ్ , 2 సిల్వర్ ,2 రజత పతాకలను సాధించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ కార్యదర్శి శ్రీ హరి , కోశాధికారి గాందే సంతోష్ , కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల మనోహర్ చొప్పదండి పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టైక్వాండో కార్యదర్శి శ్రీకాద సంతోష్ జిల్లా కోచ్ లు రాజేందర్ , కిరణ్ కుమార్ , లహరి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు రమ్య హేతిపవర్ బంగారు పతకాలు సాధించగా రమ్య అంజలి సిల్వర్ మెడల్ కీర్తి పవర్ నాగమణి బ్రౌన్ మెడల్ సాధించారు.

## ఎరువుల సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,




ఇండియన్ పోటాష్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో చెప్పండి పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఎరువుల సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ ,జిల్లా ఉద్యానవన అధికారి కమలహాసన్ రెడ్డి , మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటకు అనేక రకాలైన ప్రోత్సాహకాలు అందిస్తుందని రైతులు సబ్సిడీలను వినియోగించుకొని విరివిగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. దీనివల్ల రైతులకు సంవత్సరానికి లక్ష యాభై నుంచి రెండు లక్షల ఆదాయం ఎకరాకి కలుగుతుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చుని, మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం ఉండదని నాలుగో సంవత్సరం నుంచి ఆదాయం ప్రారంభమవుతుందని సూచించారు. ఐపీఎల్ రాష్ట్ర మేనేజర్ మిస్టర్ జాఫర్ మక్బూల్ మాట్లాడుతూ ఐపీఎల్ కంపెనీ రైతులకు అన్ని రకాలైన ఎరువులు అతి తక్కువ ధరలకు అందిస్తుందని రైతులు తమ ఇష్టానుసారం ఎరువులు అధికంగా వాడకుండాను భూసార పరీక్షలు చేసుకుని పరీక్షలో సూచించిన విధంగా ఎరువులు వాడాలని సూచించారు. జీవ ఎరువులను కూడా వినియోగించు కోవాలని రైతులకు సూచించారు.,జిల్లా మేనేజర్ నిఖిల్ మెరుగు ,అగ్రనామిస్ట్ పీ. కృష్ణ ప్రణీత్ , తో పాటు సింగిల్ విండో ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సమావేశం లో పాల్గొని సమతుల్య ఎరువుల పంటకు సరైన మోతాదులో ఎరువుల వాడకం గురించి వివరించారు . ఉద్యానవన మండల అధికారి రోహిత్ ఆయిల్ ఫామ్ సాగులో లాభనష్టాలను మేలుకోలు రైతులకు అర్థమయ్యే విధంగా వివరించారు

## జ్ఞాన సరస్వతి భజన మండలి సభ్యులకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ప్రధానం



**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ నగరంలోనికళాభారతిలో నిర్వహించిన సల్వాజి ప్రవీణ్ ఈవెంట్ వారి ఆధ్వర్యంలో మ్యూజికల్ గ్రూప్ ఆధ్యాత్మిక భజన మహోత్సవంలో 10 గంటల భజన కార్యక్రమం లో చొప్పదండి పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి భజన మండలి సభ్యులు పాల్గొని వారి గాన మాధుర్యాన్ని వినిపించారు ఈ నేపథ్యంలో వారికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్స్ నో జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ ఆలయ నిర్వాహకులు గుర్రం ఆనందరెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి సంబోజి శేఖర్ గురు స్వాములు దండే రవీందర్ గుర్రం మల్లారెడ్డి పాల్గొన్నారు ముఖ్య అతిథులుగా పంజాల శ్రీధర్ గౌడ్ డోలక్ రాజ కుమార్ పాల్గొన్నారుఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి భజన మండలి సభ్యులు దండ రమాదేవి గుర్రం జయప్రద గుర్రం విజయలక్ష్మి గాజుల రమాదేవి గుర్రం పద్మ గుర్రం కవిత భీమనాతిని విజయ లక్ష్మి పెంచగల రమాదేవి మంద విజయ ఉసిక జననీ దేవి చేట్టిపెల్లి సరళ పాత రమాదేవి పెద్ద శారద కట్ల మల్లేశ్వరి గుర్రం తిరుమల గుర్రం అరుణసిరిపురం లావణ్యఅడి గొప్పుల పద్మ అల్లం హరిత బుర్ర లావణ్య కళ్లెం లత శ్రీ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని అన్నారు అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు కడారి గంగరాజు , ప్రధాన కార్యదర్శి కల్లపల్లి అరవింద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ మాజీ కౌన్సిలర్ కొత్తూరీ మహేష్ , కొత్తూరి నరేష్ ,మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ , మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లూరి నరేష్ , పెద్దెల్లి శ్రీనివాస్ , సుధాకర్, రాజేందర్, మహేందర్, మహేష్ దినేష్ ప్రశాంత్ అనిల్ రోహిత్ ,రామారావు,అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్ మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అర్నకొండ పాఠశాలలో క్విజ్ పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు క్విజ్ కార్యక్రమంలో గెలుపొందిన దుస రాజ పదవ తరగతి ,డి. రవీంద్ర ఎనిమిదో తరగతి, బి. సాగర్ మూడో తరగతి లకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ , రాజమోళి, వెంకటేశ్వరరావు, ప్రార్థన , శ్రీకాంత్ , ఉమాదేవి, అనిత, లక్ష్మి, చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు

# కూలిపోతే కెసిఆర్ పేరు... లేకపోతే ఇందిరమ్మ పేరు

వేములవాడ, ప్రభాతవార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు రంగులు వేసి తామే చేశామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటుందని, ఈ క్రమంలో గతంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా కూలిపోతే కెసిఆర్ మీద నెట్టివేస్తూ... మంచిగా ఉంటూ ఇందిరమ్మ పేరు పెట్టడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని మాజీ సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్ అన్నారు. వేములవాడలో బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో కూల్చడం, ఎగబెట్టడం, కుంగడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమున్నాయని విమర్శించారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అధికారులతో కలిసి పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూం నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లిన క్రమంలో అక్కడ అధికారుల వైఫల్యమో... సమన్వయ లోపమో తెలియదు కానీ ఒకేసారి చాలా మంది ఇంకా అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుంచి ఎలాంటి మరమ్మత్తులు పనులు చేయక, రాగడి నేల కావడంతో పూర్తి కాని ఫ్లోరింగ్ మీద నిలబడటంతో కుంగిపోయిందని, దీనిపై ఆర్అండ్‌బి డిఈ భద్రయ్య వివరణ ఇచ్చారని, డబుల్‌బెడ్ రూం నిర్మానం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంట్, కాంక్రీటు కలుపుకోవడానికి మాత్రమే నామమాత్రంగా వేస్తామని తెలిపారు. పూర్తి స్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని వారే స్పష్టంగా చెప్పారని, కూలితే కెసిఆర్ పేరు... లేదంటే కాళేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ వాళ్లకు అలవాటైపోయందన్నారు. కాంగ్రెస్ నాయకులకు ధైర్యం ఉంటే అధికారులతో విచారణ చేయించాలని, నాణ్యత లోపించినట్లయితే పునాది నుంచి మొదలు పెట్టి పూర్తి చేసి అర్హులకు ఇందిరమ్మ ఏరు పెట్టి ఇల్లు ఇవ్వాలని, తాము కూడా అభివృద్ధిని స్వాగతిస్తున్నామని అన్నారు. మరోసారి బిఆర్ఎస్‌పై, కెసిఆర్‌పై విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సెలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాల శ్రీనివాస్, అంజద్ పాషా, ఉమర్, సత్యనారాయణ రెడ్డి, మంత సందీప్, దమ్మ భాస్కర్, రాకేష్, రఫీక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు తదితరులున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:





పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అభ్యర్థి ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి వాతావరణం ఉందని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేస్తూ దానికి నిదర్శనం మొన్నటి జూబ్లీ ఉప ఎన్నికేనని అన్నారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగాఉంటుందన్నారు. ఎంపిక కాబడిన ఏకాభిప్రాయం వచ్చిన చోట నామినేషన్ వేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు.

## విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి

**- హోంగార్డులకు ఈఓ సూచనలు**

వేములవాడ, ప్రభాతవార్త:



విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ ఎల్.రమాదేవి హోంగార్డులకు సూచించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులతో ఆలయ ఈఓ ఎల్.రమాదేవి బుధవారం మాట్లాడారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో హోంగార్డులతోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలసిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

చందుర్తి ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సంగీతం శ్రీనివాస్‌ను వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం సంగీతం శ్రీనివాస్ ను కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీ సంస్థాగత బలోపేతం, స్థానిక ఎన్నికల వ్యూహాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేస్తామన్నారు.. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి యువతరం అనుసరి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని తిరుగులేని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి కృషి చేయాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్, చంద్రుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చెట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కొనరావుపేట కోఆర్డినేటర్ నవీన్, మైనార్టీ పట్టణ సయ్యద్ పాషా, నాగం మురళి, సాగర్,సందెల శశికుమార్, ఇర్ఫాన్, రాజేందర్, నవీన్, పాండు, జాన్సన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## ప్రజల చేతిలో ఆయుధం రాజ్యాంగం

**-ప్రముఖ కాలమిస్ట్ సంపతి రమేష్**

**-బాలికల గురుకుల పాఠశాలలో రాజ్యాంగ ప్రజల పంపిణీ**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత మరియు కాలమిస్ట్ సంపతి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రమని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదనీ, రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె ఫైజన్, ఎస్.కె అబ్దుల్ విక్రమ్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చందుర్థి: ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల, నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతభూని అంబేద్కర్ చిత్ర పటానికి పూళమాలలు వేసి జై భారత రాజ్యాంగ అంటూ నినాదాలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, జలంధర్‌లు మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగం స్వీకరించిన నవంబర్ 26 ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం (కన్స్టిట్యూషన్ డే)గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని, 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా అది 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు ఈ సందర్భంలో రాజ్యాంగ ప్రధాన రచయిత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను దేశం కృతజ్ఞతతో స్మరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, యాస నవ్య, ఎగోళం మాదవి, బాల్ రెడ్డి, ఈగ శ్రీనివాస్, లక్ష్మణ్, అశోక్, రాజు శ్రీధర్, పావని, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండలంలో బీజేపీ పార్టీ సమావేశం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ కోరారు. వేములవాడ అర్బన్ మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా సీనియర్ నాయకులు కుమ్మరి శంకర్ హాజరై ఎన్నికలపై పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామం నుండి పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు ఉన్నారు.

మంథని వార్త

# గ్రామాల్లో రగులుతున్న రాజకీయం

## నేటి నుండి సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ స్వీకరణ

మంథని ప్రభాతవార్త;

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు నేటి నుండి నామినేషన్ల స్వీకరణ పర్వం మొదలు కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన నాటి నుండి గ్రామాల్లో రాజకీయ వేడి అంటుకుంది. రిజర్వేషన్ల అనుకూల ప్రకారం అభ్యర్థులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఎన్నికల హడావిడి లో మునిగిపోయారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నవారిని వారు సమీకరిస్తూ మద్దతును కూడ కట్టుకుంటున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానం మద్దతు తమకే ఇస్తుందని భావిస్తూ అభ్యర్థులు నేడు నామినేషన్ వేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. మంథని మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి నామినేషన్ ప్రక్రియకు అధికారులు 10 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో సిరిపురం క్లస్టర్ లో సిరిపురం, దుబ్బపల్లి, బెస్త పల్లి గ్రామాలు, గుంజపడుగు క్లస్టర్ లో గుంజపడుగు, చిల్లపల్లి , కన్నాల క్లస్టర్ లో కన్నాల, నాగారం, అక్క పెల్లి , మల్లెపల్లి, పుట్టపాక క్లస్టర్ లో పుట్టపాక, లక్కీ పూర్, తోటగోపయ్య పల్లె , నగరంపల్లి, మైదుపల్లి క్లస్టర్ లో మైదుపల్లి, గాజులపల్లి, కాకర్లపల్లి, గుమ్మునూరు, ఎక్లాస్పూర్ క్లస్టర్ లో ఎక్లాస్పూర్, ఖానాపూర్, సూరయ్యపల్లి, రచ్చపల్లి,




గద్దలపల్లి క్లస్టర్ లో గద్దలపల్లి, గోపాల్పూర్, చిన్న హోదాల, బిట్టుపల్లి, పోతారం క్లస్టర్ లో పోతారం, ఉప్పట్ల, విలోచ వరం, అడవి సోమనపల్లి క్లస్టర్ లో అడవి సోమనపల్లి, బట్టుపల్లి, ఖాన్ సాయి పేట, నాగే పెల్లి, వెంకటాపూర్ క్లస్టర్ లో వెంకటాపూర్, ఆరంద, మల్లారం గ్రామాలకు చెందిన వారు నామినేషన్లను వేయాల్సి ఉంటుంది. ఈ నామినేషన్లు నేటి నుండి 29వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు స్వీకరించ బడతాయి. వీటి కోసం అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# కట్టలింగంపేట సర్పంచ్ ఏకగ్రీవానికి మంతనాలు

## ఆశావాహులు ఆరుగురిలో ఇద్దరు కాసులతో బేరాలు

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం కట్టలింగంపేగ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు మంతనాలుజోరుగా సాగుతున్నాయి. మండలంలో చిన్న గ్రామపంచాయతీఅయినప్పటికీ ప్రతిసారి గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకోవడం ఆనావాయితీగా మారింది. 2006లో ఏకగ్రీవంగాకావడంతో గ్రామపంచాయతీకి ఏకగ్రీవం కింద రూ.5 లక్షలు వచ్చాయి.2019 జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని ఏకగ్రీవంగాచేసుకుంటే రూ.25లక్షలు నజరానాను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రతిసారి గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకోవడం ఆనావాయితీగా వస్తుంది.2019 జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా ప్రకటించడంతో సర్పంచి పదవిని రూ.4.50లక్షలకు కట్టబెట్టారు. తిరిగిఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసేందుకుఆరుగురు ఆశావాహులు ఉన్నప్పటికీ ఇద్దరు వ్యక్తులు మాత్రంగ్రామపంచాయతీకి డబ్బులు చెల్లించి పదవిని దక్కించుకునేందుకుబుధవారం రోజునే గ్రామపంచాయతీ సమీపంలోనే గ్రామస్తులసమక్షంలో ఇద్దరు వ్యక్తుల్లో మొదటి వ్యక్తి రూ.10.50లక్షలు వరకుచెల్లించేందుకు సిద్ధం కాగా, మరో వ్యక్తి రూ.15 లక్షలు చెల్లిస్తానంటూపోటీకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయినప్పటికీ ఆశావాహులు మాత్రం గతంలో ఏకగ్రీవ పంచాయతీకి రూ.25లక్షలు వచ్చాయా, మళ్లీ పోటీ లేకుండా ఏకగ్రీవం కుదరదంటూ నామినేషన్లు వేస్తామంటూ పట్టుబట్టడంతో బేరం బెడిసికొట్టినట్లైంది. డబ్బులు చెల్లించేందుకు ముందుకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఒకే పార్టీకి చెందినవారు కావడంతో ఈ పంచాయతీని పార్టీ పెద్దల మధ్యేల్చుకుంటామని విరమిం చుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.కాగా గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతోఏకగ్రీవం అవుతుందో పోటీ జరుగుతుందా అన్న విషయం బయపడనుంది. ఇది ఇలా ఉండగా బుధవారం రాత్రి కూడా ముఖ్య నాయకులు ఏకగ్రీవం పై మళ్లీ సమావేశాన్ని నిర్వహించారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు.. మంగళ వారం ఈ సందర్భంగా గృహ హింస, లైంగిక వేధింపుల నివారణ, నిషేధ పరిష్కార చట్టం తో పాటు వివిధ మహిళా చట్టాలపై సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయ వాది హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న 16 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్, మహిళా జేఏ సి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీ మంజరి, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగ్గ జలజ, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,బక్క శెట్టి లక్ష్మి ,, కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణమైన నిందితుడికి 4 నెలల జైలు శిక్ష

### 200 రూపాయల జరిమాన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణ లో జరిగిన రోడ్డు ప్రమాద కేసులో అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన నిందితుడు అడువాల నరేష్ కు న్యాయస్థానం 4 నెలల జైలు శిక్షతో పాటు రూ 200 జరిమానా విధించిందివివరాల్లోకి వెళితే.. జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షేక్ ఫజల్ రహమాన్, జులై 30 2020 రాత్రి సుమారు 09:30 గంటల సమయంలో తన స్నేహితుడిని ఉప్పరిపేట గ్రామానికి విడిచి, తన మోటార్ సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తున్నాడు.జగిత్యాల-నిజామాబాద్ ప్రధాన రహదారిపై స్వప్న దాబా వద్దకు చేరుకునే సరికి, జగిత్యాల వైపు నుండి చలగల్ దిశగా అతివేగంగా, నిర్లక్ష్యంగా మోటార్ సైకిల్ నడుపుతూ వస్తున్న అడువాల నరేష్, షేక్ ఫజల్ రహమాన్ మోటార్ సైకిల్ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాధితుడికి తల, ముఖం, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్కు తరలించడం జరిగింది.బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్.ఐ అనిల్ కేసు నమోదు చేసి, విచారణ జరిపి, నిందితుడిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్ గారు, నిందితుడికి 4 నెలల జైలు శిక్ష మరియు ..200 జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

# గుంజపడుగులో రాజ్యాంగ న్యాయ దినోత్సవం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని గుంజపడుగు గ్రామంలో గురువారం న్యాయ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఆదేశానుసారంగా గుంజ పడుగులోని ఉన్నత పాఠశాలలో ప్రయాణ ప్రాంగణం వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పీఎల్వి ఎల్ఎస్యుసి కమిటీ మెంబర్ ఎల్క సదానందం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక స్మరించడం జరిగింది. ప్రయాణ ప్రాంగ ఆవరణలో గ్రామ ప్రజలు,ఆటో డ్రైవర్లు హమాలీలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శివ లీల, సురేష్, రవి, స్వామి, నరేందర్, భూమయ్య రవీందర్, సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని రాజయ్య, సుందిళ్ల బానయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలు వేసి, నివాళి అర్పించారు. మృతుకి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు తీర్థాల లక్ష్మయ్య, జక్కుల సదానందం, నాయకులు ఉగ్గె మొగిలి, కెక్కర్ల శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

# భారత రాజ్యాంగంతోనే ప్రజానీకానికి సర్వ హక్కులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాలలో జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ (జాక్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే సర్వ హక్కులు పొందామని రాజ్యాంగం ద్వారానే బీసీ ఎస్సీ ఎస్టీ సమాజమంత రాబోయే రోజుల్లో మన పిల్లలు మన సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలంటే రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సూచించారు. ఈ పోరాటమే రాబోయే రోజుల్లో మన భవిష్యత్తును కాపాడుతుందని తెలియజేశారు. పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు మానాల కిషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అష్రఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీను పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ రాపర్తి రవి, చిట్టాలనారాయణ, ఉపేందర్, శివ, శెట్టి రాజేశ్వర్, పెండెం గంగాధర్, గంగిపల్లి శేఖర్, చిగుర్ల మల్లయ్య,గాజుల నాగరాజు,

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన నాటక ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజానీకానికి గౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని భీమ్ రాజ్ పల్లి, వెనుగుమట్ల, బొంకూర్, లోత్తునూర్, అబ్బాపురం, చిల్వాకోడూరు, గోవిందుపల్లి గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర బుదవారం శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో తరలివచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో ఈనెల 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నామని తెలిపారు గాయత్రి యజ్ఞం లో కూచునే వారికి ఎలాంటి రుసుము లేదని దంపతులు కానీ, ఇతరులు కానీ యజ్ఞం లో పాలవచ్చున్నారు. పాల్గొనేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీంరాజుపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గాయత్రి పరివార నిర్వాహకులు కొక్కుల శివరాజం, బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండలంలో బీజేపీ పార్టీ సమావేశం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ కోరారు. వేములవాడ అర్బన్ మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా సీనియర్ నాయకులు కుమ్మరి శంకర్ హాజరై ఎన్నికలపై పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామం నుండి పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు ఉన్నారు...

## భారత రాజ్యాంగం పుస్తకాల పంపిణీ

పెగడపల్లి: ప్రభాతవార్త



పెగడపల్లి మండల పరిధిలోని నామాపూర్ గ్రామంలో బుధవారం అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 100 భారత రాజ్యాంగం పుస్తకాలను ఇండియా రిటైర్డ్ డివిజనల్ మేనేజర్ రామడుగు నారాయణ వివిధ గ్రామాల చెందిన సంఘం నాయకులకు గ్రామస్తులకు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దయ్య రాజారామ్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తుడుముల అనిల్, ప్రధాన కార్యదర్శి ఎలగందుల విష్ణు, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, రేవెల్లి రవీందర్, రామడుగు రవీందర్, ఎలగందుల శ్రీనివాస్, నాంపల్లి, పోచయ్య, అంబేద్కర్ మండల అధ్యక్షుడు బాలి అంజయ్య, బొమ్మెన రాజారత్నం, యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని మల్లన్న పేట గ్రామంలో దొంగ మల్లన్న జాతర



ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం రాత్రి దొంగ మల్లన్న స్వామి వారి కల్యాణం మెడలమ్మ, గొల్ల కేతమ్మ లతో పూజారి రాజేందర్ అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. బుధవారం దండి వారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివవచ్చారు బెల్లంపా నకంతో వండిన బోనాలతో ఒగ్గు పూజారుల డమరుక నాదాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలను తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం క్యూ లైన్ లో వెళ్ళి స్వామివారికి బండారు (పసుపు)ను సమర్పించారు. శివశక్తుల పునకాలు భక్తుల శరణు ఘోషతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. బుధవారం దండివారు సందర్భంగా సుమారు 18 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని వివిధ సేవా టికెట్ల ద్వారా 84 వేల ఆదాయం వచ్చిందని ఈవో ముద్దం విక్రం గౌడ్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య తెలిపారు. జాతర ఉత్సవాలను డిఎస్పి రఘు చందర్ పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంఘటన జరగకుండా పోలీసులు పట్టిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నారు. ఎంపీడీవో రవీందర్రావు, సిఐలు ఏ రామ్ నరసింహ రెడ్డి, నీలం రవి, ఎస్సైలు ఎం కృష్ణసాగర్ రెడ్డి, పి ఉదయ్ కుమార్, జి మహేష్, శ్రీ సతీష్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్ శాఖ దేవాదాయశాఖ సిబ్బంది పెదివెళ్ళి నరసయ్య, కే రాజేందర్, ఆది కేశవ్, గంగాధర్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోట్లాది ప్రజల ఆత్మ గౌరవ కల్పనే రాజ్యాంగ నిర్మాణం

ప్రభాతవార్త కోనరావుపేట:

కోట్లాది ప్రజల ఆత్మగౌరవ కల్పనే రాజ్యాంగ నిర్మాణం అని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి 2కె రన్ నిర్వహించారు మెడల్స్, మొమాంటోస్ ఇవ్వడం జరిగింది. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత కొనసాగించాలని బడుగు బలహీన వర్గాల కు ఎంతో మేలు చేసిన అంబేద్కర్ రాజ్యాంగ రచన అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు తుంగ శివరాజుమండల అధ్యక్షులు మందాల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు యాస శ్రీనివాస్, అంగూరి సుధాకర్, బడే ప్రకాష్, రంజిత్, యాస ప్రశాంత్ శ్రీహరి, యువకులు తదితరులు పాల్గొన్నారు.







## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

### -మండల విద్యాధికారిని సీతాలక్ష్మి

ధర్మపురి, ప్రభాతవార్త



బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలతో జైలు శిక్షతో పాటు జరిమానా సైతం విధిస్తారని మండల విద్యాధికారిని సీతాలక్ష్మి అన్నారు. జగిత్యాల జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దోనూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా సంఘం సభ్యులకు, విద్యార్థులకు బాల్య వివాహాలు నిరోధన కోసం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వివాహం చేసుకోవడానికి అమ్మాయిలకు కనీస వయసు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తి కావాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే వారిని కాపాడడం కోసం 1098 నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


గొల్లపల్లి, ప్రభాతవార్త :



రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న పార్లమెంటరీ కమిటీలో బాబు రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టగా ఆమోద ముద్ర వేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కచ్చు కొము రయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, డీలర్ల సంఘం అధ్యక్షులు నరసాపురం రవీందర్, తాడురి సత్యనారాయణ, సామాజిక సేవకులు చౌట పెల్లి తిరుపతి ,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, బోజనపు శ్రీనివాస్, సిరికొండ తిరుపతి, చెవులమద్ది సంతోష్, చెవులమద్ది రమేష్, తాడురి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయింపు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని లింగాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ , రెవిన్యూ డి విజినల్ అధికారి మధుసూదన్ ఆదేశానుసారం లింగాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ 3 ఎకరాల భూమిని ధాన్యం కొనుగోలు కేంద్రమునకు కేటాయించినట్లు తాసిల్దార్ ఆనంద్ కుమార్ తెలిపారు.

# విజయరమణరావు ఇదిగో కూల్చివేత సాక్ష్యాలు..

- రాజీనామా చేయ్
- పాడి కౌశిక్‌రెడ్డి ప్రతి సవాల్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ;;



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విలాసాగర్-తనుగుల గ్రామాల మధ్యన ఉన్న చెక్‌డ్యాంను గుర్తు తెలియని వ్యక్తులు వారం రోజుల క్రితం పేల్చివేయడంతో చెక్‌డ్యాం పూర్తిగా ధ్వంసం అయింది. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్న



ఈ తరుణంలో చెక్‌డ్యాం పేల్చివేత సంఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించి తక్షణమే న్యాయవిచారణ జరపాలని, బాధ్యులను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వీరందరికంటే సంఘటన జరిగిన తెల్లవారి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ నేతలు సంఘటన స్థలానికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి న్యాయ విచారణకు ఆదేశించారు. ఈ సంఘటనపై పేల్చివేసిన సంఘటన ప్రాంతానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్‌అలం, హుజురాబాద్ ఎపిపి మాధవి, రెవెన్యూ, ఇంటలిజెన్స్ అధికారులు ఇప్పటికి అందరు పరిశీలించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అయినప్పటికి అంతటితో ఆగకుండా ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి నేతలు మాజీ మంత్రి హరీష్‌రావు, బిజెపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌లు చెక్ డ్యాం పేల్చివేతపై తీవ్రంగా స్పందించారు. మంగళవారం మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుకామాఫీలతో కుమ్మక్కై చెక్‌డ్యాంలను పేల్చివేస్తుందని, చేసిన ఆరోపణలకు స్పందించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణరావు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, నరేందర్‌ల ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే విజయరమణరావు మాజీ మంత్రి హరీష్‌రావుపై అసత్యపు ఆరోపణలపై కట్టబడి ఉండాలని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని విజయ రమణరావు సవాల్ విసరడంతో పెద్ద రాజకీయ దుమారమే చెలరేగింది.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రతి సవాల్..

పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు కరీంనగర్ వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావుపై విసిరిన సవాల్‌కు స్పందించిన హుజురాబాద్ బిఆర్ఎస్ శానసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి కేసిఆర్, హరీష్‌రావుల అనుమతితో హరీష్‌రావు పక్షాన ప్రతిసవాల్ విసురుతున్న ఎమ్మెల్యే విజయ రమణరావు రాజీనామా చేసి రాజకీయాల నుండి తప్పుకో అంటూ విలాసాగర్ సమీపాన ఉన్న పేల్చి వేసిన చెక్‌డ్యాం బ్లాస్ట్ చేసిన దృశ్యాలను, జెలిటిన్ వైర్లను, చేసిన రంధ్రాలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వీడియో విడుదల చేసి రాష్ట్ర రైతాంగానికి చూపించారు. ఈ సంఘటనతో జిల్లాలో ఒక్కసారిగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య నిప్పు రాజుకుంటుంది. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ మాటకు కట్టుబడి రాజీనామా చేస్తారా..? లేక మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిరిగానే తప్పుడు ఆరోపణలు.. తప్పులు కప్పిపుచ్చుకోవడం.. దాటవేసే దోరణి ప్రదర్శిస్తావా..? అంటూ కౌశిక్‌రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. ఇది తప్పు అని నిరూపిస్తే.. ఏ శిక్షకైన సిద్ధమేనని, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రతి సవాల్ విసరడంతో రాజకీయాలలో స్థానిక ఎన్నికల వేళ వాడి, వేడిగా గ్రామాలలో చర్చలు జరుగుతున్నాయి.

# మార్గదర్శకాలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నోడల్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి విధుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు. వివిధ అంశాలకు సంబంధించి నియామకం చేసిన నోడల్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలకు సంబంధించి అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల నిబంధనలు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్ధపర్చుకోవాలన్నారు. వివిధ రకాలుగా జిల్లా యంత్రాంగానికి వచ్చే ఎన్నికల ఫిర్యాదులను వేగంగా, క్వాలిటీ పరిష్కారం చూపేలా సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈసమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వంద వైఖరి

- పోలీస్ వర్సెస్ వ్యాపారులు
- సుల్తాన్ బజార్ లో ట్రాఫిక్ లేదా..?
- రోడ్డుకు హద్దులు నిర్ణయించండి
- రూల్ అందరికి ఒకేలా ఉండాలి
- మాజీ మేయర్ రవీందర్ సింగ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పచాస్ సాల్ సే దందా కర రహ హై. ఏ కిస్కీ సామాన్ హై.... క్రైసే లేతే హై. పోలీస్ హై తో అప్ని డ్యూటీ కరో. ముజే క్యో పరేషాన్ కార్తే హయ్యి.....ఇవి వ్యాపారులంత పోలీస్ లపై వెళ్లగక్కిన విషయం. మంగళవారం నగరంలో రాత్రి వ్యాపారులకు, పోలీస్ లకు జరిగిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. చివరకు వ్యాపారులు దుకాణాలు మూసేసి బుధవారం రోడ్డెక్కి పరిస్థితికి చేరుకుంది. అత్యవసర వేళ పనికి వచ్చే శాంతి కమిటీ సభ్యులు జోక్యం చేసుకోవడంతో బయటకు విషయం రాలేదు. వ్యాపారులు వర్సెస్ పోలీస్ గా కొనసాగిన హైడ్రామాపై ప్రభాతవార్త కథనం...కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆరోపించారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్ లో పోలీసుల తీరుకు నిరసనగా దుకాణాలు మూసేసి బంద్ పాటిస్తున్న వ్యాపారులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ తలమానికంగా ఉందన్నారు. వ్యాపారులు కట్టే పన్నులు, జీఎస్టీలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు అందరికీ ఒకే నిబంధనలు అమలు చేయాలన్నారు. ఈ విషయంపై పోలీస్ కమీషనర్ ను కలిసి వివరిస్తామని తెలిపారు. సుల్తాన్ బజార్ లో కూడా రోడ్లు చిన్నగానే ఉంటాయి, అక్కడ వ్యాపారం జరగడం లేదా అని ప్రశ్నించారు..

## ట్రాఫిక్ చిక్కులు

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాలతో కొన్నిసమయల్లో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతుంది. ఆ సమయాల్లో ఒక్క ట్రాఫిక్ జంక్షన్ వద్ద వాహనదారులకు కనీసం 10నిమిషాలు పైనే పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇవేమీ పట్టనట్టు ప్రవర్తించే పోలీసులు మాత్రం చలానాలు వసూల్ చేయడం లో ముందుకు సాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంగళవారం రాత్రి పోలీస్ లు దాడులు చేసి ఫుట్ పాత్ వ్యాపారులపై కొరడా ఝుళిపించారు. బయటపెట్టిన వస్తువులను చేతికి అందిన తీరుగా పట్టుకొని స్టేషన్ కి తరలించారు. ఏళ్ల తరబడిగా వ్యాపారం చేస్తున్నామని ఇది పద్ధతి కాదంటూ వ్యాపారులు పోలీస్ లకు మధ్య వాగ్వివాదం జరిగింది. అయినా పోలీసులు వినకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ అధికారులు కూడా కొంతమంది కొందరికి సానుకూలంగా ఉన్నారని ఆరోపించారు...బుధవారం వ్యాపారులంత ఏకమై ఆందోళన చేపట్టారు.

## ఒక్కో చోట ఒక్కో నిబంధన

మంగళవారం ఘటనపై వ్యాపారులు ఆగ్రహంతో ఆందోళన బాట పట్టారు. వారికి రాజకీయ నేతలు కూడా తోడయ్యారు. ట్రాఫిక్ పోలీసులు నగరంలో ఒక్కో చోట ఒక్క నిబంధన పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ధ్వజమెత్తారు. కరీంనగర్ మార్కెట్ రోడ్ లో లేని ఆక్రమణలు శాస్త్రి రోడ్ లోనే ఉన్నాయా...అంటూ పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని చోట్లా ఒకే తరహా నిబంధనలు అమలు చేయాలని ఒక వర్గం పట్ల అనుకూలంగా వ్యవహరిస్తూ ఈ విధంగా చేయడం పోలీస్ అధికారులకు మంచిది కాదన్నారు. గీత గీసి దాటద్దని చెప్తే అక్కడే వ్యాపారం చేసుకుంటామని ఎన్ని చోట్ల ఫుట్ పాత్ లు ఆక్రమించిన ఒక వర్గం వారిపై కన్నెత్తి చూడని పోలీసులు తమను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. అనుభవం లేని అధికారులను పెట్టి నిబంధనల పేరిట వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఏది ఏమై నప్పటికీ నగరంలో ట్రాఫిక్ పోలీస్ ల పనితీరుపై రోజురోజుకు విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యాపారవర్గాలు బహిరం గంగానే విమర్శించడంపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.






# బిఆర్ఎస్ పుట్టిందే ప్రజలను నట్టేట ముంచేందుకు చెక్ డ్యాములు నాణ్యత లేకుండా నిర్మించారు

## ఎమ్మెల్యే విజయరమణ రావు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

కోట్లాది రూపాయలతో కరీంనగర్ నుండి మంథని ముత్తారం వరకు నిర్మాణం చేపట్టిన 8 చెక్ డ్యాం లలో నాణ్యత లేక కూలిపోతుంటే బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటనీపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆరోపించారు.బుధవారంకరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆర్ బి గెస్ట్ హౌస్ లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వోడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూవాగులపై చెక్ డ్యాములు నాణ్యత లేకుండా కట్టారని మంథని నుండి కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములలో నాణ్యత లేదన్నారు.డిజైన్ కరెక్టు లేదని మలహార్, మండలం నుండి శ్రీరాంపూర్, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములు డిజైన్ చేసి కాంట్రాక్టు పిలిచి నిర్మాణం చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అవి కూలిపోవడంతో బావా, బామ్మర్దులు ఇద్దరు అబద్ధాలు నెత్తినెత్తుకొని రోజు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎనిమిది చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే గుంపుల, తనుగుల, జమ్మికుంట మధ్యలో ఉన్న డ్యాం 2020లోనే కూలిపోయాయని అప్పుడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావు కాదని అన్నారు. శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట(పోచంపల్లి)లో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ నాలుగు సంవత్సరాల క్రితమే కూలిపోయిందని పేర్కొన్నారు. రూపు నారాయణపేట, వీణవంక చెక్ డ్యాంలు సైతం కూలిపోయాయన్నారు. మడక, మల్లారెడ్డిపల్లె లో ఉన్న చెక్ డాం కూలిపోయిందని సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి, నీరుకుల్ల, గొల్లపల్లి,ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి లోని వి సైతం కూలిపోయిందన్నారు. సిరిసిల్లలో దళితులను కొట్టి జైలులో పెట్టించి ఇసుకను ఎత్తుకుపోయింది మీ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అద్భుతమని చెప్పుకుంటున్న బిఆర్ ఎస్ టూరిజం ప్లాంట్ అంటూ చెప్పుకొచ్చారని అది ప్రస్తుతం కూలిపోయిందన్నారు. చెక్ డాం పేల్చి వేశారని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని,నిరూపించకుంటే హరీష్ రావు రాజకీయాల నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. హుసేనియా వాగులో నిర్మించిన చెక్ డ్యాములు సైతం మూడు కూలిపోయాయని ఆన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2009 14 లో గంగారం దగ్గర 14 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డాం ఎన్ని వరదలు వచ్చినా అలాగే ఉందన్నారు. 9 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కర్ర కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అంకితం చేసి అమలు చేసిన రోజైన నవంబర్ 26ను పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవాన్ని డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగ బుధవారం




నిర్వహించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై పలువురు నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో పాటు దేశ ప్రజలకు హక్కులు కల్పించే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టడం వెనుక వారికి ఉన్న ఆలోచన విధానాన్ని గౌరవిస్తూ అంతటి మేధావులు భారతదేశంలో పుట్టడం పట్ల గర్వపడాలని, భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగ విలువలను దాని గొప్పదనాన్ని చాటి చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు.. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగపరమైన హక్కులు, సమానత్వం విషయంలో మెరుగైన పరిపాలన అందించగలుగుతామని అన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి విద్యాధికారి వి పావని

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

6 నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలను బడిలో తప్పనిసరిగా చేర్పించాలని మండల విద్యాధికారి వి పావని అన్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో బడి బయట పిల్లల సర్వేలో భాగంగా శ్రీ సాయి క్లే బ్రిక్స్, మణికంఠ ఫ్లైయుష్ బ్రిక్స్, శాతవాహన ఫీడ్ ప్లాంట్లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాధికారి పావని మాట్లాడుతూ ఒరిస్సా, బీహార్ రాష్ట్రాల నుంచి ఇటుక బట్టీలలో పనిచేయుటకు వచ్చిన తల్లిదండ్రులతో, బట్టి యజమానులతో మాట్లాడారు. 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. ఆరు నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతయ్య, శ్రీనివాస్, రాజు రెడ్డి, ఐఈఆర్ పి తిరుపతి, సిఆర్పిలు ఆంజనేయులు, శ్రీనివాస్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామం లో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఈ సందర్భంగా బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. కార్యక్రమం లో కవ్వం పల్లి రవి, తిరుపతి, మార్క ఎల్లయ్య, జింక మధునయ్య, రొడ్డ సంపత్, కనకయ్య, సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## అల్ఫోర్స్ లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలో చాలా గొప్పదని, ఇతర దేశాలకు ఆదర్శనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో రాజ్యాంగ




దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.భారత రాజ్యాంగంలోని విషయాలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తాయన్నారు. ప్రజలందరికీ కనీస అవసరాలను కల్పించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం నిర్వర్తించాల్సినటువంటి బాధ్యతలను రాజ్యాంగంలో చాలా చక్కగా తెలియపరచడం జరిగినదని వాటన్నిటిని కూడా ప్రభుత్వాలు వివిధ సందర్భాలలో తప్పనిసరిగా అమలుపరిచి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా చాలా ఘనంగా సంవిధాన్ దినోత్సవంగా నేడు జరుపుకుంటారని అన్నారు.ఇదే రోజున జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుకుంటారని చెప్పారు.రాజ్యాంగాన్ని దత్తత తీసుకున్న నేడు భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియపరుస్తామని, ప్రధానంగా రాజ్యాంగం ప్రాధాన్యత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి లోబడి కార్యక్రమాలను చేపట్టి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ కమీషనర్‌కు స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈసమన్ల జారీ, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులు, గ్రామాలను సెక్టార్లుగా, సబ్‌సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ఎస్సైలు సాంబమూర్తి,చీనా నాయక్ , సంజీవ్ ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాసరచన లో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

హుస్నాబాద్ లోతెలంగాణ జేఏసీ వారి ఆధ్వర్యం లో బుధవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు భారత రాజ్యాంగం విశిష్టతలు హక్కులు, బాధ్యతలు ఎదుర్కొంటున్న సవాళ్లు అను అంశంపై జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన డి అక్షయ (సీఈసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం) విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వాగేషన్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని పొందిన విద్యార్థిని డి అక్షయ, పి రాములు పిజిటి సివిక్స్ లను పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ అభినందించారు.

## శాతవాహన న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని న్యాయ కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా జడ్జి శివ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం చారిత్రక ప్రాముఖ్యతను గుర్తుచేశారు. సభ అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నైతికతను చురుకుగా ఆచరించాలని కోరారు.రాజ్యాంగం దేశానికి సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర ప్రతిపత్తిని తెచ్చిందన్నారు. పౌరులందరికీ సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయం సమానత్వం స్వేచ్ఛను అందించడంలో ఎంతో తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు,యూనివర్సిటీ రిజిస్ట్రార్ రవి కుమార్,ప్రిన్సిపాల్ సుజాత,ప్రిన్సిపాల్ హరికాంత్,న్యాయ కళాశాల అధ్యాపకులు డా.వెంకట్ కన్నా, అనిల్ సింగ్,అరుణ్ సింగ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అందజేసిన ఎస్ఐ

**వీణవంక, ప్రభాత వార్త:**




వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండారి తిరుపతి ఏప్రిల్ 30 తేది 2024 రోజున సెల్ ఫోన్ పోగొట్టుకొని, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ రఘుపతి సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బండారి తిరుపతి కి బుధవారం ఎస్ఐ ఆవుల తిరుపతి అప్పగించారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### -- ఎంపిడివో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎంపిడివో బాబు తెలిపారు. కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 10 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నామినేషన్ కేంద్రాల్లో 27వ తేది నుండి 29వ తేది వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ అభ్యర్థి గ్రామపంచాయతీ నుండి నో డ్యూ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఎన్నికల నిబంధన ప్రకారము జత చేయవలసిన అన్ని పత్రములను నామినేషన్ ఫారానికి జతచేసి, అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు మాత్రమే నామినేషన్ కేంద్రంలో వచ్చి నామినేషన్ వేయాల్సి ఉంటుందని, మిగతా వాళ్ళందరూ కూడా నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోనే ఉండాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో సిఐ హరికృష్ణ, తహశీల్దార్ సురేష్ బాబు, ఎంఈఓ శ్రీధర్, ఎంపిఓ చేతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో స్పోర్ట్స్ మీట్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

పిఎం శ్రీ మోడల్ స్కూల్ నందు బుధవారం పాఠశాల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డా. జి. అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐహరికృష్ణ, కమలాపూర్ ప్రతాపగిరి శ్రీనివాస్, ఎంపియుపిఎస్ పంగిడిపల్లి, ఎస్ఏ తెలుగు సారయ్య



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిఎం శ్రీ పథకంలో భాగంగా తమ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అండర్ - 14 విభాగంలో వేర్వురుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మంచి ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హాస్టళ్ళలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి

### -- ఏఐఎస్ఎఫ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, వార్షిక పరీక్షలు ఉన్నదున హాస్టల్ వార్డెన్ హాస్టల్ లో అందుబాటులో ఉండి స్టడీ అవర్స్ పెట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత రోజురోజుకు అధికమవడంతో అనేక మంది విద్యార్థులు చలిని తట్టుకోలేకపోతున్నారని, వేడి నీటి సౌకర్యం కల్పిస్తే బాగుంటుందన్నారు. సౌకర్యాలు తక్కువగా ఉన్న హాస్టల్లో అధికారులు సందర్శించి వాటిని బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, రామారపు నాని, శివారెడ్డి, భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ ఫామ్ పంటలతో రైతులకు మేలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

రైతులు మారుతున్న కాలాన్ని అనుగుణంగా నూతన పంటల సాగు పై దృష్టి పెట్టాలని, ఆయిల్ ఫామ్ పంటలతో రైతులకు మేలు కలుగుతుందని హుజురాబాద్ హార్టికల్చర్ అధికారిని బి. మంజువాణి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో రైతులకు ఆయిల్ ఫామ్ పంటల పై అవగాహన సదస్సు చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చుని, ఈ పంట రైతులకు భావి తరాల పంటగా అవుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాంప్రదాయ నూనె గింజల కంటే 4 నుంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుందన్నారు. ఒకే భూమిలో 4 రకాల పంటలు సాగు చేసి మూడింతలు అధిక ఆదాయం పొందవచ్చుని ఆమె అన్నారు. పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, గెలలు కోసే విధానం, అంతర పంటలతో వచ్చే ఆదాయం గురించి ఆమె రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ తోట ఒకసారి వేస్తే 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తుందని, 7 ఏండ్ల నుండి అంతర పంటగా కోకో, వక్క, జాజికాయ సాగుతో వంద ఏండ్ల వరకు ఆదాయం పొందవచ్చుని అన్నారు. డ్రిప్పు పరికరాలకు 80 100 శాతం సబ్సిడి, పంట సాగుకు ఎకరానికి 4200 నాలుగేండ్ల వరకు ప్రభుత్వం నుండి కల్పించిన సబ్సిడి ఉంటుందని ఆమె అన్నారు. ఈ సదస్సులో సింగిల్ విండో కార్యవర్గం శంకర్, ప్రభాకర్ రెడ్డి, సాయిలు, లక్ష్మారెడ్డి, అనసూయ, బ్యాంకు సీఈవో గోస్కుల వివేకానంద, రైతులు పాల్గొన్నారు.

## దేవంపల్లి గురుకులంలో వైద్య శిబిరం..

**మానకొండూర్ , ప్రభాతవార్త:**

మానకొండూరు మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో బుధవారం రాష్ట్రీయ బాల స్వస్తియా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వైద్య శిబిరంలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మొగిలి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎలర్జీ, రక్తహీనత, పుట్టుకతో ఉన్న లోపాలవంటి వివిధ రోగాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు , డ్రగ్స్



వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు సబ్బుతో శుభపరచుకోవాలని, వ్యక్తిగత శుభ్రాతను పాటించాలన్నారు . మానసికంగా దృఢంగా ఉండాలని, భయాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ వైద్య శిబిరం కోసం కృషి చేసిన హెల్త్ సూపర్వైజర్ హరిణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు గోలి జగన్నాథం, వైస్ ప్రిన్సిపాల్ ఆది, కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. రేణుక అధ్యాపకులు శివప్రసాద్, మనోహర్, ఉపాధ్యాయ కార్యదర్శి నరసింహ చారి, కార్యాలయ పర్యవేక్షకులు గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేదునూర్ పోలింగ్ బూత్ ను పరిశీలించిన సీఐ..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలంలోని నేదునూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 165 పోలింగ్ బూత్ ను ఎల్ఎండి సిఐ సదన్ కుమార్ పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వసతుల గురించి ఆరా తీశారు. భోజన వసతి ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సీఐ సూచించారు



# హార్టికల్చర్ లో డాక్టరేట్ పొందిన ఊరటి మహేష్

**దుగ్గొండి, నవంబర్ 26, ప్రభాతవార్త**

ఉద్యానవన రంగంలో విశేష ప్రతిభ కనబరచి అతిచిన్న వయసులో డాక్టరేట్ పట్టా సాధించి అందరిమన్ననలు పొందాడు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామవాసి.వివరాల్లోకి వెళితే దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన,మహమ్మదపురం వ్యవసాయ సహకార సొసైటి చైర్మన్ ఊరటి సునీత మైపాల్ రెడ్డిల కుమారుడు డాక్టర్ ఊరటీ మహేష్ ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం కావడంతో వారికష్టంతో చదువుపై మక్కువ పెంచుకున్నాడు.చిన్ననాటి నుండే ఉన్నత చదువుల వైపుకు అడుగువేసి వ్యవసాయ ఉద్యానవన రంగం నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశాడు.అనంతరం పిహెచ్ డి చేసేందుకు గాను మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించిన యువ విద్యావేత్త పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టానందుకున్నాడు.ఈ యువ విద్యావేత్త 27 ఏళ్లకే డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ నుండి హార్టికల్చర్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డి) లో పట్టా పొందేందుకు గాను పరిశోధన మార్గదర్శకులు డాక్టర్ కె.ఎం. యువరాజ్ ఆధ్వర్యంలో స్వాలో రూట్ (డికాల్పిస్ హామిల్టోనీ) పరిశోధన అంశంతో జన్యు వైవిధ్యం మరియు విలువ పెంపుపై అధ్యయనాలు పూర్తి చేశాడు. ఈ యువ విద్యావేత్త. 2016-2020 విద్యా సంవత్సరంలో కొండాలక్ష్మణ బాపూజీ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీలో బి.ఎస్.సి హార్టికల్చర్ లో తన ప్రతిభతో 7.98 ఓ.జీ.పి.ఏ సాధించాడు. అనంతరం 2020-2022 కాలంలో కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి హార్టికల్చర్ పూర్తి చేసి ఓ జీ పి ఏ 8.95 సాధించాడు. 2022-2025 లో డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీలో పీహెచ్.డి పూర్తి చేసి ఓ జీ పి ఏ 9.37 సాధించాడు.తన పరిశోధనలో స్వాలో రూట్ ఒక ఔషధ మొక్కగా ఉండడంతో జన్యు వైవిధ్యం,విలువ పెంపు అవకాశాలను లోతుగా అధ్యయనం చేసి శభాష్ అనిపించాడు.ఈ పరిశోధన ఉద్యాన ఉత్పత్తుల వినియోగం మరియు మార్కెట్ విలువ పెంపులో కొత్త మార్గాలను చూపనుందని విశ్వవిద్యాలయ అధ్యాపకులు మహేష్ ప్రతిభకు మంత్రముగ్ధులయ్యారు.విద్యాభ్యాసం చేస్తూనే డాక్టర్ మహేష్విద్యా ప్రయాణంలో దేశీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పేపర్లను ప్రజెంట్ చేసి అనేక అవార్డులను సొంతం చేసుకున్నాడు.పరిశోధన మరియు శాస్త్రీయ ప్రజెంటేషన్లలో తమ ప్రతిభను నిరూపించాడు. అచ్చిన వయసులోనే డాక్టర్ సాధించడంతో దుగ్గొండి మండల వివిధ శాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు వర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని డాక్టర్ ఊరటీ మహేష్ ప్రస్తుత యువతకు సందేశం పంపారు.భవిష్యత్తులో పరిశోధన, బోధన,మరియు ఉద్యాన రంగ అభివృద్ధిలో సేవలను కొనసాగించాలనే ఆలోచనతో మహేష్ ముందుకెళ్తానన్నారు.చిత్తశుద్ధి, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డాక్టరేట్ పొందడం గర్వంగా ఉన్నది.తల్లిదండ్రులు.వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మా కుమారుడు డాక్టర్ మహేష్ తన కష్టాన్ని చూస్తూ ఉన్నత చదువులు చదివి నేడు ఉద్యానవన రంగంలో డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఊరటి సునీత మైపాల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.





# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు.జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుదలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టిపోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టిపోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పిళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్ల యజమానులకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచరం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షి ంచాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు టిపోల్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతగా 7 మండలాల్లోని 122 గ్రామ పంచాయతీలలో, రెండవ విడుతలో 7 మండలాల్లోని 144 గ్రామ పంచాయతీలు, మూడవ విడుతలో 6 మండలాల్లోని 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర సంకల్ప కార్యశాల

## స్వదేశీ ఉత్పత్తులనే వాడాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**భారతదేశం ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడకుండా దేశాన్ని ఆర్థిక సామాజిక పారిశ్రామిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఇతర నైపుణ్యాలతో దేశీయ ఉత్పత్తులను పెంచి స్వయం ఆధారిత దేశంగా మార్చడమే లక్ష్యంగా ఆత్మ నిర్భర భారత్ పథకం లక్ష్యమని స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మ నిర్భర భారత్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ 2020 సంవత్సరంలో కరోనా మహమ్మారితో రెండు సంవత్సరాల పాటు ప్రపంచాన్ని గడగడ లాడించిన సమయంలో ప్రపంచంలోని చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని కానీ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు తీసుకువచ్చిన ఆత్మ నిర్భయ భారత్ పథకం పేరుతో ప్రత్యేక నిధులు కేటాయించి మేక్ ఇండియా మేడ్ ఇండియా స్కిల్ ఇండియా పేరుతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో వస్తు సేవల ఉత్పత్తులను తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా తీసుకువచ్చారని అన్నారు. గతంలో భారతదేశం రక్షణ మరియు ఇతర రంగాలకు సంబంధించిన ఆయుధ సంపత్తిలో ఇతర దేశాలపై ఆధారపడ్డారని కానీ నరేంద్ర మోడీ గారు ప్రధాని అయ్యాక ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ను చూసి ప్రపంచమే నివ్వెర పోయిందని అన్నారు.తరువాత ఇతర దేశాలు భారత నైపుణ్యాన్ని మెచ్చుకొని ఆయుధ సంపత్తిపై భారతదేశంపై ఆధారపడి ఆయుధ సంపత్తి కొనుగోలుకు క్యూ కట్టాయని అన్నారు. అంతే కాకుండా ఇతర దేశాల్లో ఉత్పత్తి అయిన ఐఫోన్ల కంటే భారత్లో ఉత్పత్తి అయిన ఐఫోన్లు నాణ్యతగా ఉండడం వల్ల ఇతర దేశాలకు చెందిన వారు అధికంగా కొనుగోలు చేయడం వల్ల భారత్ కు డిమాండ్ పెరిగిందని అన్నారు. మోడీ గారు దేశ అభివృద్ధికి తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్లనే పదకొండవ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నాలుగవ స్థానానికి చేరుతుందని అన్నారు.

# లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త**

వరల్డ్ స్టూడెంట్స్ డే సందర్భంగా కస్తూర్బా విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఎస్సే రైటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి వి.వర్షిత,రెండవ బహుమతి రుత్విక,మూడవ బహుమతి తేజస్వి,అదే విధంగా ఉత్తమ విద్యార్థులకు మెడల్స్ మొదటి బహుమతి వి.వర్ష,రెండవ బహుమతి రశ్మిత,మూడో బహుమతి జి వైష్ణవి,కన్సోలేషన్ బహుమతి సంధ్యలకు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు చెన్నారావుపేట లీడ్ ఫౌండేషన్ మండల ఇన్చార్జి నర్మేట యాదగిరి, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంచాల హరీష్, రూపిక,శ్రావణ్ కుమార్, సాదు నరసింహారావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజస్విని, రాజ్యలక్ష్మి ్మ,దేవిక,సంధ్యారాణి, కమలమ్మ, సుజాత, ఉమా, షాహినా,అనిత, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.